

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 216 | బుధవారం 22 ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల : 05

## రేవంత్ రాహువు.. కేసీఆర్ కేతువు



- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- నువ్వు చావాలంటే నువ్వు చావాలంటూ ఒకరికొకరు పైకి తిట్టుకుంటూ ఇద్దరూ కలిసి తెలంగాణ ప్రజలను చంపుకుతింటున్నారు.
- కాళేశ్వరం సహా కేసీఆర్ కుటుంబం చేసిన అవినీతిని కప్పిపుచ్చేందుకు రేవంత్ రెడ్డి విశ్వ ప్రయత్నాలు
- జీవన్ రెడ్డి విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద విధానాలను పాటిస్తోంది
- జీవన్ రెడ్డిని పార్టీలో చేర్చుకోవడం ఇష్టం లేక అలిగి ఢిల్లీ పోయారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

**హైదరాబాద్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహువు అయితే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కేతువు అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అభివర్ణించారు. నువ్వు చావాలంటే నువ్వు చావాలంటూ ఒకరికొకరు పైకి తిట్టుకుంటూ ఇద్దరూ కలిసి తెలంగాణ ప్రజలను చంపుకుతింటున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం సహా కేసీఆర్ కుటుంబం చేసిన అవినితిని కప్పిపుచ్చేందుకు రేవంత్ రెడ్డి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. కరీంనగర్‌లోని రేకుర్తి చెరువు సుందరీకరణ పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ - మిగతా3లో



## ప్రధాని మోదీ ఒక 'ఉగ్రవాది'

- 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం సమాఖ్య స్ఫూర్తికి దక్కిన విజయం
- తమిళనాడు ఎన్నికల ప్రచారంలో మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు
- "అన్నాదురై ఫొటో పెట్టుకునే ఏఐఏడీఎంకే వారు మోదీతో ఎలా కలుస్తారు?

## నేరుగా చేపట్టే నియామకాల్లో 95 శాతం స్థానికులకే

- గెజిట్ నోటిఫికేషన్ జారీ
- ప్రభుత్వ ఉద్యోగుల స్థానికతపై మార్పులు
- 26 జిల్లాలు, 6 జోన్‌లు, 2 మల్టీజోన్‌లతో కొత్త కేడర్ వ్యవస్థ
- నేరుగా చేపట్టే నియామకాల్లో 95 శాతం స్థానికులకు ప్రాధాన్యం
- అమల్లోకి లోకల్ కేడర్ వ్యవస్థ




**అమరావతి**

ఏపీలో ప్రభుత్వ ఉద్యోగాల స్థానికత విధానంలో కీలక మార్పులు జరిగాయి. 26 జిల్లాలు, 6 జోన్‌లు, 2 మల్టీజోన్‌లతో కొత్త కేడర్ వ్యవస్థను ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది. ఇకపై నేరుగా చేపట్టే నియామకాల్లో 95 శాతం స్థానికులకు ప్రాధాన్యం కల్పిస్తూ అవకాశాల పంపిణీకి కొత్త దిశను నిర్దేశించింది. జిల్లా నుంచి మల్టీజోన్ స్థాయి వరకు స్పష్టమైన విభజనతో నియామకాలు, బదిలీల్లో పారదర్శకతకు బాటలు పరిచింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలు, బదిలీలకు సంబంధించి ఇప్పటి వరకు అమల్లో ఉన్న జోన్‌ల విధానాన్ని - మిగతా3లో



## మేము రామమందిరం నిర్మిస్తే, మమత సన్నిహితుడు బాబ్రీ మసీద్ కడుతున్నారు

- ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే ప్రతిభ ఆధారంగా యువతకు ప్రతి సంవత్సరం లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని
- బంగాల్‌లో అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తామని వెల్లడి
- "ఒకప్పుడు కుల్టీ దేశంలో ఇనుప ఖనిజ ఉత్పత్తికి కేంద్రంగా ఉండేది
- కానీ మమతా బెనర్జీ ప్రభుత్వం దానిని మోకరిల్లేలా చేసింది.
- అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తాం

## ధనిక రాష్ట్రం.. పేద ప్రజలు



### జనాభాలో 67% మంది పేదరికంలోనే మగ్గుతున్నారు



- తలసరి ఆదాయం, జీడీపీ పెరుగుదల పరంగా అగ్రస్థానంలో తెలంగాణ రాష్ట్రం
- ప్రపంచ స్థాయి టెక్ హబ్‌గా, పరిశ్రమల నగరంగా హైదరాబాద్
- రాష్ట్రంలోని సంపద కొంత మంది కులాల, కుటుంబాల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉందని తెలుస్తోంది.



## ఇరాన్ వార్ ఎఫెక్ట్.. భారత్‌లో తగ్గిన ఎరువుల ఉత్పత్తి

- నేచురల్ గ్యాస్ ద్వారా ఎక్కువగా యూరియాను ఉత్పత్తి చేస్తారు
- భారతీయ ఎరువుల రంగంలో యూరియా చాలా ప్రాధానమైంది

## తమిళనాడు, బంగాల్‌లో ఎన్నికల ప్రచారానికి తెర

- పోలింగ్‌కు ఈసీ ఏర్పాట్లు
- ఏప్రిల్ 23న ఉదయం 7 గంటలకు ప్రారంభంకానున్న పోలింగ్
- మే 4న జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ
- తమిళనాడులో ఓటు హక్కు వినియోగించుకోనున్న 5.67 కోట్ల మంది ప్రజలు



## సింగపూర్ పర్యటనలో ఏపీ మంత్రులు

- అతిపెద్ద లైఫ్‌స్టైల్ సెంటర్ టాంపైన్స్ హబ్ సందర్శన
- సింగపూర్ పర్యటనలో ఏపీ మంత్రుల బృందం పర్యటన
- ఆ దేశ మంత్రి గన్ సియో హువాంగ్‌తో భేటీ
- అనంతరం అతిపెద్ద లైఫ్‌స్టైల్ సెంటర్ టాంపైన్స్ హబ్ సందర్శన



**అమరావతి**

సింగపూర్ పర్యటనలో భాగంగా మంత్రుల బృందం ఆ దేశ వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి గన్ సియో హువాంగ్‌తో భేటీ అయింది. రెండు దేశాల మధ్య ఇప్పటికే ఉన్న స్నేహ, ఆర్థిక భాగస్వామ్యంతోపాటు పలు రంగాల్లో సహకారంపైనా చర్చించారు. అనంతరం సింగపూర్‌లో అతిపెద్ద లైఫ్‌స్టైల్ సెంటర్ టాంపైన్స్ హబ్‌ను మంత్రుల బృందం సందర్శిం చింది. ఆ దేశ సామాజిక నిర్మాణం, ప్రజలకు కల్పిస్తున్న సౌకర్యాలపై అక్కడి అధికారులు రాష్ట్ర బృందానికి ప్రజెంటేషన్ ఇచ్చారు. 7 రోజుల పర్యటన కోసం సింగపూర్ చేరుకున్న మంత్రులు మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, బీసీ - మిగతా3లో



## మరోసారి ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

- ముందస్తు ప్రకటించినట్లు ఏప్రిల్ 22తో ఇరాన్‌పై అమెరికా కాల్పుల విమరణ ఒప్పందం ముగియనుంది
- పశ్చిమాసియా యుద్ధ చర్చల్లో అమెరికా స్థానం బలంగా ఉంది
- ప్రస్తుతం కొనసాగుతున్న కాల్పుల విరమణ ఒప్పందం పొడిగించే అవకాశం లేదు.

# రేవంత్ రాహువు.. కేసీఆర్ కేతువు

-మొదటిపేజీ తరువాయి

శంకుస్థాపన చేశారు. అనంతరం మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు గుగ్గిళ్ల రమేశ్, బోయినిపల్లి ప్రవీణ్ రావు, బండ రమణారెడ్డి తదితరులతో మీడియాతో రేవంత్ రెడ్డి, కేసీఆర్‌పై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ..'కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధిలో భాగంగా అమృత్- 2 పథకంలో భాగంగా 3 చెరువుల పునరుజ్జీవం కోసం 5 కోట్ల 82 లక్షల రూపాయల నిధులను కేంద్రం మంజూరు చేసింది. అందులో భాగంగా 1 కోటి 98 లక్షల రూపాయలతో ఈరోజు రేకుర్తి చెరువు పునరుజ్జీవ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉంది. డ్రైనేజీ నీరు చెరువులోకి రాకుండా చర్యలు తీసుకోవడంతోపాటు రేకుర్తి చెరువును అందంగా తీర్చిదిద్ది కరీంనగర్ ప్రజలు కుటుంబాలతో కలిసి వచ్చి సేద తీరేలా మినీ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా. దీంతోపాటు కరీంనగర్ గల్లీలోని రోడ్లను నిర్మించాలని నిర్ణయించాం. రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ లో గుంతలు పడ్డ అన్ని గల్లీల్లో రోడ్లను నిర్మిస్తాం.

**రేవంత్ రాహువు.. కేసీఆర్ కేతువు..**

ప్రజల దృష్టిని మళ్లించేందుకు కేసీఆర్, రేవంత్ రెడ్డి ఒకరినొకరు తిట్టుకుంటున్నారు. నువ్వు చావాలని ఒకరు, నేను చావాలని కోరుకుంటావా? అని ఇంకొకరు చావుల గురించి మాట్లాడుకుంటున్నారు. నిజానికి వీళ్లిద్దరూ కలిసి తెలంగాణ ప్రజలను సంపుకొనితింటున్నారు. కాళేశ్వరం విషయంలో లక్ష కోట్ల రూపాయల స్కాం జరిగిందని గత



ఎన్నికల్లో పదేపదే చెప్పిన రేవంత్ రెడ్డి.. సీఎం అయ్యాక అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీ అక్రమాలపైనే విచారణ జరపాలని సీబీఐకి లేఖ రాశారు. నిజానికి వాటి విలువ రూ.9 వేల కోట్లు మాత్రమే. డిజైన్ లోపాలవల్లే ఆయా బ్యారేజీలు డ్యామేజీ అయ్యాయని అందరికీ తెలుసు. అయినా లక్ష కోట్ల ధనం వృథాపైనా, అవినీతిపైన సీబీఐ విచారణ జరపాలని ఎందుకు కోరడం లేదు? కేసీఆర్ కుటుంబాన్ని కాపాడటానికే రేవంత్ రెడ్డి చాలా తెలివిగా 9 వేల కోట్లపైనే విచారణ జరపాలని సీబీఐ లేఖ రాస్తున్నారు. మోటార్ల కొనుగోలులోనే పెద్ద అవినీతి చేశారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి వ్యవహారంపై కాళేశ్వరం విషయంలో వీళ్లు ఆడుతున్న డ్రామాలపై తెలంగాణ ప్రజలకు త్వరలోనే లేఖ రాస్తాం.

జీవన్ రెడ్డి విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద విధానాలను పాటిస్తోంది. జీవన్ రెడ్డిని పార్టీలో చేర్చుకోవడం ఇష్టం లేక అలిగి ఢిల్లీ పోయారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. వాళ్లే బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు కోసం పోయారని అంటున్నారు. అన్నీ అబద్దాలే. బీఆర్ఎస్ తో బీజేపీ పొత్తే ఉండదు. బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకున్న చరిత్ర కాంగ్రెస్ దే. భవిష్యత్తులో జరిగేది కూడా అదే. బీజేపీ ఎన్నడూ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదు. ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికలొస్తే బీజేపీ గెలుస్తుంది. తన సీటు ఖాళీ అవుతుందనే భయంతోనే రేవంత్ రెడ్డి ఏకంగా రాహుల్ గాంధీ సీటుకు ఎసరు పెట్టారు. తెలంగాణలో బీజేపీ గెలిచే అవకాశాల్లేవని జీవన్ రెడ్డి అన్నంత మాత్రాన నిజం కాబోదు. ఆ మాటకొస్తే నిజామాబాద్ లో ఎవరు గెలిచారు. తెలంగాణలో 8 ఎంపీ సీట్లు బీజేపీ గెలుచుకుంది.

**తేజస్వీ సూర్య కామెంట్స్‌పై..**

తేజస్వీ సూర్య వ్యాఖ్యలను కాంగ్రెస్, బీఆర్ఎస్ వక్రీకరించాయి. తెలంగాణ ఉద్యమకారులను దేశ భక్తులతో పోల్చారని తేజస్వీ నాతో చెప్పారు. దేశ విభజన సమయంలో కాంగ్రెస్, బ్రిటీషర్ల విధానాల వల్ల లక్షలాది మంది చనిపోయారు. తెలంగాణ విషయంలోనూ కాంగ్రెస్ చేసిన తప్పిదాల వల్ల 1400 మంది బలిదానమయ్యారని తేజస్వీ చెప్పారు. ఈ విషయాన్ని వక్రీకరించి అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. నిజానికి పార్లమెంట్ లో కాంగ్రెస్ ఎంపీలే తెలంగాణ బిల్లును వ్యతిరేకిస్తే.. అడ్డుకుని తెలంగాణ బిల్లును ఆమోదించి సుష్మాస్వరాజ్ ఆధ్వర్యంలో బీజేపీ ఎంపీలే కదా. ఆనాడు సోనియాగాంధీని బలిదేవత అని రేవంత్ రెడ్డే చెప్పారు కదా. అట్లాంటి వ్యక్తి కేబినెట్ లో

# కాంగ్రెస్ సీఎం.. ఎన్డీఏ నేతలతో స్నేహం

**హైదరాబాద్ :** జాతీయ రాజకీయాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెంటర్ ఆఫ్ ద అట్రాక్షన్ గా నిలుస్తున్నారు. ఎన్డీఏ నేతలతో ఆయన నెరుపుతున్న స్నేహం జాతీయ మీడియాను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రధానంగా కేంద్రం తీసుకువచ్చిన డీలిమిటేషన్ బిల్లుపై తొలి నుంచి తీవ్ర వ్యతిరేక స్వరం వినిపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర దక్షిణాది సీఎంలను కార్యోన్ముఖులు చేశారని అంటున్నారు. దీంతో అటు కాంగ్రెస్ పార్టీలో ఒక్కసారిగా రేవంత్ రెడ్డికి ప్రాధాన్యం పెరిగింది. ఇలాంటి మయంలో ఆయన ఎన్డీఏ నేతల విందు భేటీకి హాజరై తనదైన రాజకీయాన్ని ఆవిష్కరించారనే చర్చకు కేంద్ర బిందువుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం జాతీయ రాజకీయ పరిణామాలు గమనిస్తే అధికార ఎన్డీఏ కూటమి, విపక్ష ఇండియా కూటమికి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు ఉన్నాయి. కానీ, కాంగ్రెస్ ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఎన్డీఏ కూటమి నేతలు నిర్వహించిన బ్రేక్ ఫాస్ట్ భేటీకి హాజరుకావడం తీవ్ర చర్చనీయాంశంగా మారిందని అంటున్నారు. మహిళా బిల్లు ఓడిపోయిన కారణంగా అటు బీజేపీ పెద్దలు, ఇటు కాంగ్రెస్ నేతలు తదుపరి వ్యూహంపై సమాలోచనలు చేస్తున్న సమయంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఎన్డీఏ ఎంపీలు, ఇతర నేతలతో సరదాగా గడపడమే హాట్ టాపిక్ అవుతోంది. పార్లమెంటు ప్రత్యేక సమావేశాల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు రోజులుగా ఢిల్లీలోనే ఉన్నారు. శుక్రవారం మహిళా బిల్లుపై ఓటింగ్ నిర్వహించిన కారణంగా ఆయన దేశ రాజధానిలో ఉండి విపక్షాన్ని సంఘటితం చేయడంపైనే దృష్టి పెట్టారు. ఇక కేంద్ర ప్రభుత్వాన్ని ఓడించి తమ మాట నెగ్గించుకున్నామని సంబరాలు చేసుకున్నారు. ఈ పరిస్థితుల్లో ఆయన శనివారం



ఉదయం ఏపీకి చెందిన కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ఇంటికి వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది ఎంపీలకు కేంద్ర మంత్రి విందు ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి మంత్రులు రామ్మోహననాయుడు, కుమారస్వామి హాజరయ్యారు. అదేవిధంగా ఏపీకి చెందిన పలువురు టీడీపీ సీనియర్లు వెళ్లారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి కూడా వారిని కలిసేందుకు మంత్రి శ్రీనివాసవర్మ నివాసానికి వెళ్లారని అంటున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణకు చెందిన బీజేపీ నేత లక్ష్మణ్ కూడా హాజరయ్యారు. అంతా కలిసి సరదాగా మాట్లాడుకున్నారు. రాజకీయానికి అతీతంగా జరిగిన ఈ కార్యక్రమానికి చెందిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి. విభిన్న రాజకీయ వేదికల్లో ఉన్న ముఖ్య నేతలు ఒక చోట కలుసుకోవడం, సరదాగా నవ్వుతో మాట్లాడు కోవడం అరుదైన సంఘటనగా వ్యాఖ్యానిస్తున్నారు. సీఎం రేవంత్ ప్రత్యేక ఆకర్షణగా నిలవడమే కాకుండా జాతీయ స్థాయిలో ఆయన ప్రాధాన్యత పెరగడంతో ఈ కార్యక్రమం కూడా అందరి దృష్టిని ఆకర్షించిందని చెబుతున్నారు.

# ప్రైవేట్ వీడియోలతో బాలికలు, యువతుల్ని బ్లాక్ మెయిల్

**హైదరాబాద్ :** సోషల్ మీడియా వేదికగా చేసుకుని బాలికలు, యువతులను మోసం చేస్తున్న కోడూరి చంద్రశేఖర్ ఆజాద్ అలియాస్ అర్జున్ ను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఖరీదైన కార్లు, పబ్‌లలో దిగిన ఫొటోలను చూపిస్తూ తాను రిచ్ ఫ్యామిలీకి చెందినవాడినని నమ్మించి చాటింగ్ ద్వారా అమ్మాయిలకు దగ్గరయ్యేవాడు. తరువాత ప్రేమ పేరుతో లోబరుచుకుని వారితో ఏకాంతంగా గడిపిన వీడియోలు, ఫొటోలతో బ్లాక్ మెయిల్ చేసి డబ్బు గుంజుతున్నట్లు గుర్తించారు. గడిచిన రెండేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 20 మందికి పైగా యువతులను అర్జున్ మోసం చేసినట్లు తెలుస్తోంది. బాధిత యువతుల ఫిర్యాదుతో నిందితుడిపై మరో 3 కేసులు నమోదు చేశారు. మరో కేసును నార్సింగి పీఎస్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. జూబ్లీహిల్స్ సీఐ శ్రీనివాసులురెడ్డి, ఎస్సై వినోద్‌కుమార్ దర్యాప్తు చేపట్టారు.

ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం చామళ్లమూడికి చెందిన ఆజాద్ అలియాస్ అర్జున్ ప్రస్తుతం మియాపూర్‌లో ఉంటున్నాడు. ధనవంతుల ఇళ్లల్లో పనిచేసే డ్రైవర్స్, వాచ్‌మెన్, ఇతర సిబ్బందితో పరిచయం పెంచుకుని వారికి కొంత నగదు ఇస్తూ ఆ ఇంట్లోని బాలికలు, యువతుల్ని ట్రాప్ చేసేవాడు. నిందితుడు అర్జున్ కేవలం సోషల్ మీడియా చాటింగ్‌కే పరిమితం కాలేదు. బాలికలు, యువతులతో ఏకాంతంగా ఉన్న గడిపిన సమయంలో రహస్యంగా ఫొటోలు, వీడియోలు తీసేవాడు. తనతో శారీరక సంబంధం పెట్టుకున్న వారికి ఆ ప్రైవేట్ వీడియోలు చూపించి బాధితులను బ్లాక్ మెయిల్ చేసేవాడు. వారి వద్ద నుంచి వేల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసేవాడు. జూబ్లీహిల్స్‌కు చెందిన ఒక 15 ఏళ్ల బాలికకు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమయ్యాడు. తరువాత మాయమాటలతో బాలికను లోబరుచుకున్నాడు. రాత్రివేళ ఎవరూ లేని సమయంలో ఇంటికెళ్లి బాలికను కలిసేవాడు. ఇది



గమనించిన బాలిక తల్లి ఫిర్యాదుతో పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. పోక్సో కేసులో జైలుకు వెళ్లినా, బయటకు వచ్చాక మళ్లీ ఆ బాలికను వేధించాడు. వారి డ్రైవర్ కృష్ణ, అతడి భార్య సరస్వతి సెల్‌ఫోన్లలో ఆ బాలిక నిందితుడు అర్జున్‌తో తరచుగా మాట్లాడేది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమెతో నిందితుడు ఏకాంతంగా గడిపేవాడు. ఈ విషయం ఇంట్లోవాళ్లకు చెబుతానంటూ డ్రైవర్ భార్య బాలికను బెదిరించింది. మరోవైపు అర్జున్ కూడా బెదిరించడంతో ఇంట్లో దాచిపెట్టిన రూ.29 లక్షల నగదును చోరీ చేసిన బాలిక తనను బ్లాక్ మెయిల్ చేస్తున్న అర్జున్‌కు రూ.13 లక్షలు ఇవ్వగా, డ్రైవర్ భార్య సరస్వతికి 10 లక్షలు ఇచ్చినట్టు ఫిర్యాదు చేశారు. నార్సింగికి చెందిన మరో యువతిని కూడా నిందితుడు మోసం చేశాడు. గుంటూరులో కాలేజీలో చేరేందుకు వెళ్లిన ఆమెను హోటల్‌కు తీసుకెళ్లి శారీరకంగా కలిశాడు. తరువాత పలుమార్లు ఇద్దరూ పబ్‌లు, హోటళ్లకు వెళ్లారు. ఆ తరువాత ప్రైవేట్ వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరించి ఆమె నుంచి గోల్డ్ చైన్ కాజేశాడు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఏం చేస్తున్నారో ఓ కంట కనిపెట్టాలని, వారి చర్యలు కొంచెం భిన్నంగా, అనుమానంగా కనిపిస్తే విషయాలు ఆరాతీయాలని లేకపోతే దారుణాలు జరిగే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరించారు.

## నేరుగా చేపట్టే నియామకాల్లో 95 శాతం స్థానికులకే

-మొదటిపేజీ తరువాయి

పునర్వ్యవస్థీకరిస్తూ కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం గెజిట్‌లో నోటిఫై చేసింది. దీంతో ఇప్పటి వరకు అమల్లో ఉన్న పబ్లిక్ ఎంప్లాయిమెంట్ ఆర్డర్-1975 రద్దై కేంద్ర ప్రభుత్వం కొత్తగా జారీ చేసిన ఏపీ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ ఆర్డర్-2005 నిబంధనలు అమల్లోకి వచ్చాయి. రాష్ట్రంలో 26 జిల్లాల ప్రాతిపదికన కొత్త జోన్‌ల విధానాన్ని ఏర్పాటు చేశారు. ఇటీవలే 2 కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడంతో 28 జిల్లాలకు కొత్త గెజిట్ నోటిఫికేషన్ కోసం కేంద్రానికి మళ్లీ ప్రతిపాదన పంపనున్నారు. ఇప్పుడు జారీచేసిన నోటిఫికేషన్ ప్రకారం 26 జిల్లాలు, 6 జోన్‌లు, రెండు మల్టీజోన్‌ల స్థాయిలో లోకల్ కేడర్ వ్యవస్థ అమలులోకి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం అన్ని పోస్టుల్ని 27 నెలల్లోగా ఈ కేడర్‌లలోకి సర్దుబాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది.

**ప్రధానమైన మార్పులు ఇవీ!**

కొత్త నిబంధనల ప్రకారం జూనియర్ అసిస్టెంట్, దానికి సమానమైన, దానికంటే తక్కువస్థాయి పోస్టులకు, ఉపాధ్యాయ పోస్టులకు జిల్లా యూనిట్‌గా పరిగణిస్తారు. జూనియర్ అసిస్టెంట్ కంటే పైస్థాయి నుంచి సూపరింటెండెంట్ వరకు, ఒకటో స్థాయి గెజిటెడ్ పోస్టులకు జోన్ యూనిట్‌గా పరిగణిస్తారు. ఆ పైస్థాయి నుంచి డిప్యూటీ కలెక్టర్ వరకు, వాటికి సమానమైన పోస్టులకు మల్టీజోన్‌ని లోకల్ ఏరియా లేదా కేడర్ యూనిట్‌గా పరిగణిస్తారు. ఇప్పటి వరకు రాష్ట్రస్థాయి పోస్టులుగా ఉన్నవి ఇకపై మల్టీజోన్ పోస్టులుగా మారతాయి. ఆంధ్రప్రదేశ్ సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయాలు, ప్రత్యేక కార్యాలయాలు, సంస్థలు, రాష్ట్రస్థాయి కార్యాలయాలు, రాజధాని ప్రాంతంలోని పోలీసు ఉద్యోగాలకు ఈ లోకల్ ఏరియా నిబంధనలు వర్తించవు.

ప్రస్తుతం జిల్లా స్థాయి నియామకాల్లో 80:20 నిష్పత్తి, జోనల్ స్థాయిలో 70:30 నిష్పత్తిలో స్థానిక, స్థానికేతర కోటా అమలు చేస్తున్నారు. ఇకపై నేరుగా చేపట్టే అన్ని స్థాయిల ఉద్యోగ నియామకాల్లో 95 శాతం స్థానికులకు, 5 శాతం స్థానికేతరులకు కోటా ఉంటుంది. స్థానిక అభ్యర్థులు లేకపోతే 3 సంవత్సరాల వరకు పోస్టుని క్యారీ ఫార్వర్డ్ చేస్తారు. కనీసం ఒక పోస్టునైనా ఓపెన్ కేటగిరీగా ఉంచాలన్న నిబంధన ఉంది. మల్టీజోన్-1 పరిధిలో జోన్-1లో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలు ఉంటాయి. అదే విధంగా జోన్-2లో అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలు వస్తాయి. జోన్-3 పరిధిలో పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలు ఉన్నాయి. మల్టీజోన్-2 పరిధిలో జోన్-4లో గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు ఉన్నాయి. జోన్-5లో తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప జిల్లాలు ఉన్నాయి. జోన్-6 లో నంద్యాల, అనంతపురం, కర్నూలు, శ్రీసత్యసాయి జిల్లాలు చేరాయి.

## సింగపూర్ పర్యటనలో ఏపీ మంత్రుల

-మొదటిపేజీ తరువాయి

జనార్ధన్‌రెడ్డిలకు విమానాశ్రయంలో అక్కడి తెలుగు అసోసియేషన్ ఘన స్వాగతం పలికింది. తర్వాత మంత్రుల బృందం సింగపూర్ విదేశీ వ్యవహారాలు, వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి గన్ సియో హువాంగ్‌తో భేటీ అయింది. సింగపూర్‌లోని భారత హై కమిషనర్ సమక్షంలో జరిగిన సమావేశంలో భారత్ --సింగపూర్ మధ్య ఉన్న దీర్ఘకాలిక స్నేహ సంబంధాలు, ఆర్థిక భాగస్వామ్యం, పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయడంపై ఇరు దేశాల నేతలు చర్చించారు. ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడుల విస్తరణ, మౌలిక వసతులు, లాజిస్టిక్స్, పునరుత్పాదక శక్తి రంగాల్లో సహకారంపై చర్చ జరిగింది. స్మార్ట్ సిటీస్, అర్బన్ ప్లానింగ్, వ్యర్థాల నిర్వహణలో సింగపూర్ నైపుణ్య వినియోగం, నైపుణ్యాభివృద్ధి, వృత్తిపరమైన విద్య, శిక్షణ కార్యక్రమాలు, ఫిన్‌టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి టెక్నాలజీ రంగాల్లో భాగస్వామ్యం వంటి అంశాలపై విస్తృత స్థాయిలో చర్చలు జరిగాయి. సింగపూర్‌లోని ఆధునిక పరిపాలన విధానాలు, నగరాభివృద్ధి నమూనాలు, సుస్థిర అభివృద్ధి అంశాలపై ఆ దేశ ప్రభుత్వం శిక్షణ ఇవ్వనుంది. సమావేశం పూర్తి సానుకూల వాతావరణంలో జరిగిందని, భవిష్యత్తులో ఇరు దేశాల సంబంధాలు మరింత బలపడతాయని నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు.

**లైఫ్‌స్టైల్ సెంటర్ టాంపైన్స్ హబ్ సందర్శన**

అనంతరం సింగపూర్‌లో అతిపెద్ద లైఫ్ స్టైల్ సెంటర్‌గా ఉన్న అవర్ టాంపైన్స్ హబ్‌ను మంత్రుల బృందం సందర్శించింది. క్రీడలు, థియేటర్లు, స్విమ్మింగ్ పూల్స్, లైబ్రరీలు, షాపింగ్ మాల్‌తో టాంపైన్స్ హబ్ రిక్రియేషన్ హబ్‌గా ఉంది. అవర్ టాంపినీస్ హబ్‌లో ఉన్న ఫెస్టివ్ ఆర్ట్స్ థియేటర్‌ను మంత్రులు సందర్శించారు. సింగపూర్ సామాజిక నిర్మాణం,ప్రజలకు కల్పిస్తున్న సౌకర్యాలపై అక్కడి అధికారులు మంత్రులకు ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ పర్యటనలో సింగపూర్‌లో ఆధునిక పరిపాలనా విధానాలను, మౌలిక సదుపాయాల అభివృద్ధిని మంత్రుల బృందం అధ్యయనం చేయనుంది. సింగపూర్ ప్రభుత్వం, ప్రపంచ బ్యాంక్‌తో సింగపూర్-ఏపీ జాయింట్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ వరల్డ్ క్లాస్ అవగాహన ఒప్పందంలో భాగంగా, సింగపూర్ పాలన నమూనా, రాజకీయ జవాబుదారీతనం, నేషన్ ఫస్ట్ వంటి నాయకత్వ సూత్రాలపై నిర్వహించే ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ శిక్షణా కార్యక్రమంలో మంత్రులు పాల్గొంటారు.

# ధనిక రాష్ట్రం.. పేద ప్రజలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రం దేశంలో తలసరి ఆదాయం, జీడీపీ పెరుగుదల పరంగా అగ్రస్థానంలో నిలుస్తోంది. హైదరాబాద్ ప్రపంచ స్థాయి టెక్ హబ్‌గా, పరిశ్రమల నగరంగా పేరు తెచ్చుకుంటే రాష్ట్రం మొత్తంగా "ధనిక రాష్ట్రం"గా ప్రచారం కూడా బలమైంది. కానీ ఇటీవల వచ్చిన సమగ్ర సామాజిక ఆర్థిక కుల సర్వే సమాచారం ఒక వేర్వేరు రాష్ట్రంలోని సంపద కొంత మంది కులాల, కుటుంబాల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉందని తెలుస్తోంది. జనాభాలో 67% మంది పేదరికంలోనే మగ్గుతున్నారు. అంటే ధనిక రాష్ట్రం అంటే సంపద కొందరి చేతుల్లో మాత్రమే ఉండి, అధికారం భూమి అవకాశాలు కూడా వారి చేతిలోకి వెళ్లిన స్థితి.తలసరి ఆదాయం పరంగా తెలంగాణ దేశంలో మొదటి?రెండో స్థానంలో ఉండటం వాస్తవం. 2023?24 అంచనాల ప్రకారం రాష్ట్ర తలసరి ఆదాయం సుమారు రూ.3.5?3.8 లక్షల మధ్య ఉంది. కానీ ఈ సగటు పైన ఉండిపోతూ, ఉపాధి, ఆస్తులు, అప్పులు, విద్య, ఆరోగ్యం వంటి 42 సూచీల ఆధారంగా తయారు చేసిన సోషియో?ఎకనామిక్, ఎడ్యుకేషన్, ఎంప్లాయ్‌మెంట్, పొలిటికల్ అండ్ క్యాస్ట్ సర్వే-2024 ప్రకారం రాష్ట్ర జనాభాలో 67 శాతం మంది ప్రజలు కనీస జీవన ప్రమాణం కూడా అందుకోలేని స్థితిలో ఉన్నారు. అంటే మొత్తం ధనం కొందరి కుటుంబాల కుటుంబాల్లో మాత్రమే ఒక చక్రంలా తిరుగుతూ, మిగతా భాగానికి హక్కు బాధ్యత స్టేటస్ లేకుండా పోయింది.ప్రభుత్వం 42 సూచీల ఆధారంగా కాంపోజిట్ బ్యాక్‌వర్డ్‌నెస్ ఇండెక్స్ (సీబీఐ) తయారు చేసింది. చదువు, ఉద్యోగం, ఆదాయం, ఆస్తులు, అప్పులు, రాజకీయ ప్రాతినిధ్యం, నివాస సౌకర్యాలు, విదుద్యుత్, తాగునీరు, ఆరోగ్య సేవలు వంటివాటిని స్కోర్‌లుగా మార్చారు. ఈ స్కోర్ 0?126 మధ్య ఉంటుంది. 0 నుంచి 81 లోప తీవ్ర పేదరికం, సామాజిక?ఆర్థికంగా బాహ్యంగా వెనుకబడిన స్థితి. 81 కంటే ఎక్కువ ఉంటే సాపేక్షంగా మెరుగైన, స్థిరపడిన స్థితి. సర్వేలో 242 కులాల్లో 135 కులాలు 0?81 శ్రేణిలో ఉన్నాయి. అంటే రాష్ట్రంలోని సగానికన్నా ఎక్కువ కులాలు దీర్ఘకాలిక పేదరిక చక్రంలో ఉన్నాయి. ఈ సీబీఐ స్కోర్‌లను కులం?ప్రాంతం?జెండర్ వారీగా విశ్లేషిస్తే, ఎవరికి ఎలా అవకాశాలు అందడం లేదో స్పష్టం అవుతుంది.షెడ్యూల్డ్ కాస్ట్(ఎస్సీ)లో 97 శాతం మంది రాష్ట్ర సగటు కన్నా తక్కువ స్థాయిలో ఉన్నారని సీబీఐ సూచిస్తోంది. వ్యవసాయ కూలీలు, దస్తూరీ పనులు, అస్థిర ఉద్యోగాలు, అప్పుల బరువు, విద్యలో ప్రవేశాల పరిమితి, గుడిసెల ప్రజానీకంగా ఉండడం వారిని పేదరిక చక్రంలో పట్టుకుని పెట్టాయి. ఈ కులాలకు చెందిన భూములు, ఆస్తులు చాలా తక్కువగా ఉండడం వారి స్థితిని మరింత గంభీరంగా మార్చింది. షెడ్యూల్డ్ ట్రైబ్స్(ఎస్టీ) 99 శాతం మంది రాష్ట్ర సగటు కంటే తక్కువ స్థాయిలో ఉన్నారు. అటవీ?పర్వత ప్రాంతాల్లో నివాసం, ప్రపంచానికి దూరం, ఆధునిక వనరులు?ఉద్యోగాలు అందకపోవడం వారి స్థితిని మరింత గంభీరంగా చేస్తున్నది. వారికి దగ్గరలో ఉన్న వనరులు కూడా సరైన విధంగా ప్రయోజనం చేకూరడం లేదు. ఇక బ్యాక్‌వర్డ్ క్లాసెస్(బీసీలు) 71 శాతం రాష్ట్ర సగటు కంటే తక్కువ స్థాయిలో ఉన్నారు. రాష్ట్ర జనాభాలో బీసీలు 56% మందిగా ఉండడం వల్ల వీరు కూడా "సింహభాగం" కన్నా ఎక్కువ వెనుకబడి ఉన్నారు.హైదరాబాద్ చూస్తే ఎత్తయిన భవనాలు కనిపిస్తాయి. అంటే సంపద కొందరి చేతుల్లోనే ఉంది. తెలంగాణలో ఆర్థికంగా బాగున్న కులాలు రెడ్డి, కరణం, బ్రాహ్మణులు, కోమటి, పట్నాయక్‌లు, వర్మ, ఓసీ క్రిస్టియన్లు, అయ్యంగార్లు, కమ్మ, అయ్యంగులు, వెలమ, రాజు, కాపులు తదతరులు ఉన్నారు. బీసీలలో తెలంగాణలో 56 శాతం ఉన్నారు. ఎస్సీలు 15 శాతం, ఎస్టీలు 10 శాతం, ఓసీలు 15 శాతం ఉన్నారు. కానీ 67 శాతం ప్రజలు సగటు జీవన ప్రమాణం కన్నా తక్కువ స్థాయిలో బతుకుతున్నారు.

ఎలా అవకాశాలు అందడం లేదో స్పష్టం అవుతుంది.షెడ్యూల్డ్ కాస్ట్(ఎస్సీ)లో 97 శాతం మంది రాష్ట్ర సగటు కన్నా తక్కువ స్థాయిలో ఉన్నారని సీబీఐ సూచిస్తోంది. వ్యవసాయ కూలీలు, దస్తూరీ పనులు, అస్థిర ఉద్యోగాలు, అప్పుల బరువు, విద్యలో ప్రవేశాల పరిమితి, గుడిసెల ప్రజానీకంగా ఉండడం వారిని పేదరిక చక్రంలో పట్టుకుని పెట్టాయి. ఈ కులాలకు చెందిన భూములు, ఆస్తులు చాలా తక్కువగా ఉండడం వారి స్థితిని మరింత గంభీరంగా మార్చింది. షెడ్యూల్డ్ ట్రైబ్స్(ఎస్టీ) 99 శాతం మంది రాష్ట్ర సగటు కంటే తక్కువ స్థాయిలో ఉన్నారు. అటవీ?పర్వత ప్రాంతాల్లో నివాసం, ప్రపంచానికి దూరం, ఆధునిక వనరులు?ఉద్యోగాలు అందకపోవడం వారి స్థితిని మరింత గంభీరంగా చేస్తున్నది. వారికి దగ్గరలో ఉన్న వనరులు కూడా సరైన విధంగా ప్రయోజనం చేకూరడం లేదు. ఇక బ్యాక్‌వర్డ్ క్లాసెస్(బీసీలు) 71 శాతం రాష్ట్ర సగటు కంటే తక్కువ స్థాయిలో ఉన్నారు. రాష్ట్ర జనాభాలో బీసీలు 56% మందిగా ఉండడం వల్ల వీరు కూడా "సింహభాగం" కన్నా ఎక్కువ వెనుకబడి ఉన్నారు.హైదరాబాద్ చూస్తే ఎత్తయిన భవనాలు కనిపిస్తాయి. అంటే సంపద కొందరి చేతుల్లోనే ఉంది. తెలంగాణలో ఆర్థికంగా బాగున్న కులాలు రెడ్డి, కరణం, బ్రాహ్మణులు, కోమటి, పట్నాయక్‌లు, వర్మ, ఓసీ క్రిస్టియన్లు, అయ్యంగార్లు, కమ్మ, అయ్యంగులు, వెలమ, రాజు, కాపులు తదతరులు ఉన్నారు. బీసీలలో తెలంగాణలో 56 శాతం ఉన్నారు. ఎస్సీలు 15 శాతం, ఎస్టీలు 10 శాతం, ఓసీలు 15 శాతం ఉన్నారు. కానీ 67 శాతం ప్రజలు సగటు జీవన ప్రమాణం కన్నా తక్కువ స్థాయిలో బతుకుతున్నాం

# కమల్ అమృత్ వాణి-111 శ్లోకం.



ఆత్మనియమసంపన్నో నరో లోకే విరాజతే ।
అనియంత్రితచిత్తస్య జీవితం నిశ్చలమేవ హి ॥తాత్పర్యం.ఆత్మ నియంత్రణ గొప్ప గుణం.నియమంతో జీవించినవాడు ఎదుగుతాడు.అనియంత్రిత మనసు తప్పులకు దారి తీస్తుంది .క్రమశిక్షణ జీవనాన్ని గాడిలో ఉంచుతుంది.నియమం విజయానికి పునాది. ఆత్మనియంత్రణ శక్తిని పెంచుతుంది.అది మనిషిని గొప్పవాడిని చేస్తుంది.నియమమే గౌరవానికి మార్గం.

- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## తహశీల్దార్ ని మర్యాద పూర్వకముగా కలిసిన బిసివి అధ్యక్షులు మరియు హై కోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ



కదిలించే వార్త పరిగి ఏప్రిల్ 21

శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ హసీనా సుల్తానా ని మర్యాద పూర్వకముగా కలిసిన బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మరియు హై కోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ మరియు బిసివి బృందం ,ఈ సందర్భంగా తహశీల్దార్ తో పరిగి మండలంలోని బహుజనులు ఎదుర్కొంటున్న వివిధ భూ సమస్యలు మరియు శ్మశాన వాటికలు గురించి చర్చించడం జరిగినది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహాదారులు రొద్దం బాబు,రామాంజినప్ప,ప్రధాన కార్యదర్శి పెనుకొండ రవి కుమార్, ఉపాధ్యక్షులు రంగేపల్లి నాగరాజు,సోమందేపల్లి మాజీ ఎంపీటీసీ కిష్టప్ప, రాయలసీమ ఉపాధ్యక్షులు చల్లపల్లి ఈశ్వర్,రామదాసు,సురేష్,పరిగి మండల అధ్యక్షులు నరేష్,సోమందేపల్లి మండల అధ్యక్షులు బుల్లెట్ మల్లికార్జున,మూర్తి,గంగాధర్, అంజి, శ్రీనివాసులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పరిగి సబ్ ఇనస్పెక్టర్ కి ఆత్మీయ సన్మానం చేసిన బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మరియు హై కోర్ట్ అడ్వకేట్ శివరామకృష్ణ



కదిలించే వార్త పరిగి ఏప్రిల్ 21 శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలంలో నూతన సబ్ ఇనస్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన రవికుమార్ ను బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మరియు హై కోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ ఆత్మీయ సన్మానం చేయడం జరిగినది.ఈ సందర్భంగా సబ్ ఇనస్పెక్టర్ రవికుమార్ కు బహుజన చైతన్య వేదిక ప్రజా సమస్యలపైన చేస్తున్న వివిధ రకాల కార్యక్రమాల గురించి తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక గౌరవ అధ్యక్షులు బాబు ప్రసాద్,రామాంజినప్ప, ప్రధాన కార్యదర్శి పెనుకొండ రవికుమార్, ఉపాధ్యక్షులు రంగేపల్లి నాగరాజు,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు భిచాగానిపల్లి రామాంజినప్ప,రాయలసీమ ఉపాధ్యక్షులు చల్లపల్లి ఈశ్వర్,ప్రచార కార్యదర్శి సురేష్,పరిగి మండల అధ్యక్షులు నరేష్, కిష్టప్ప,బుల్లెట్, మూర్తి, శ్రీనివాసులు, బాబా,భాష,తిప్పన్న, అంజి మరియు పోస్ట్మాన్ గంగాధరప్ప పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి మోదీ ని ఉగ్రవాదితో పోల్చడం కాంగ్రెస్ వైఖరికి నిదర్శనం.

### - మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యలు సిగ్గుచేటు.
### - భా.జా.పా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 21

దేశ రాజకీయాల్లో విలువలు, సంస్కారం, బాధ్యతాయుత వైఖరి మరిచి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రధానమంత్రి మోదీ గారి పై , తీవ్రవాది అని చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటుఅని భా.జా.పా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వేంపల్లి లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకత్వంపై ఘాటు విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యంలో భావ భేదాలు సహజమే అయినప్పటికీ, వ్యక్తిగత దూషణలు తో రాజకీయ సంస్కృతిని కాంగ్రెస్ దిగజార్చింది అని ఆయన అన్నారు. "దేశానికి నాయకత్వం వహిస్తున్న ప్రధాని స్థానంలో ఉన్న వ్యక్తిపై అవమానకర పదజాలం ఉపయోగించడం బాధ్యతాయుత రాజకీయాలకు విరుద్ధం" అని ఆయన పేర్కొన్నారు.గతంలో కూడా ఖర్గే ఇలాంటి వ్యాఖ్యలు చేసి, అనంతరం వాటిని సవరించుకున్న అధికారం కోల్పోయిన కాంగ్రెస్ నాయకత్వం నేడు స్థిరత్వం మరియు పరిపక్వత లోపాన్ని సూచిస్తోందని విమర్శిం చారు. ఎన్నికల్లో అభివృద్ధి, పార్టీ "విధానాలపై చర్చ జరగాల్సిన సమయంలో వ్యక్తిగత విమర్శలకు దిగడం, కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన దిశ లేకపోవడాన్ని తెలియజేస్తోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇదే విధమైన వైఖరి, భాషా పద్ధతులతో ముందుకు సాగితే ప్రజలు మరో రెండు దశాబ్దాలు అధికారాన్ని దూరంగా ఉంచుతారని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఈ పరిణామాలను ఆత్మపరిశీలనకు అవకాశంగా తీసుకుని, వయస్సు మీద పడిన ప్రభావం వల్ల జాతీయ పార్టీ అధ్యక్షుడు ఈ రకమైన వ్యాఖ్యలు చేస్తున్నారని, వెంటనే మల్లికార్జున్ కర్గే నాయకత్వంలో మార్పులు చేసుకోవాలని ఆయన సూచించారు. గౌరవప్రదమైన రాజకీయ సంస్కృతిని నెలకొల్పి, ప్రజల విశ్వాసాన్ని తిరిగి పొందే దిశగా అడుగులు వేయాలి. లేదంటే ప్రజలు దీర్ఘకాలం పాటు ప్రత్యామ్నాయాలను ఎంచుకునే పరిస్థితి ఏర్పడుతుంది" అని వ్యాఖ్యానించారు.ప్రజాస్వామ్యంలో గౌరవం, బాధ్యత, మరియు దేశ ప్రయోజనాల పట్ల నిబద్ధత అత్యంత ముఖ్యమని హరిప్రసాద్ తన ప్రకటనలో స్పష్టం చేశారు.

## నెల్లూరులో వేంపల్లె విద్యార్థి మృతి.

### - కుటుంబ సభ్యులను పరామర్శించిన టిడిపి నియోజవర్గ ఇన్చార్జ్.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 21

వేంపల్లె పంచాయతీ పరిధిలోని చింతలమడుగు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త నల్ల మేకల రామాంజ నేయులు కుమారుడు రాజేష్(20) ఫార్ము-డి విద్యాభ్యాసం చేస్తున్నాడు. విద్యార్థి రాకేష్ యాదవ్ రోడ్డు ప్రమాదంలో అకాల మం ణం పట్ల టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి, టిడిపి మండల ఇన్చార్జ్ అర్జగట్టు రఘునాథరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం వారు రాకేష్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితర సంతాపం తెలిపారు.

# మలేరియా రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### - సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య





వేముల కదిలించే వార్త ఏప్రిల్ 21

మలేరియా నిర్మూలనే ధ్యేయంగాఇప్పుడు మనం సాధించగలం.. ఇప్పుడు మనం తప్పక సాధించాలి"లి అనే నినాదంతో వేముల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో మంగళవారం 'ప్రపంచ మలేరియా దినోత్సవం' సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు మలేరియా వ్యాధిపై అవగాహన సదస్సు మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ.. మలేరియా అనేది ఆడ అనాఫిలిస్ దోమల ద్వారా వ్యాపించే ప్రమాదకరమైన వ్యాధి అని, దీని పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రధానంగా ఈ క్రింది నివారణ చర్యలు పాటించాలని ఆయన వివరించారుపరిసరాల పరిశుభ్రతలి: నివాస ప్రాంతాల చుట్టూ మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా దోమల ఉత్పత్తిని అరికట్టవచ్చు.వ్యక్తిగత రక్షణ: రాత్రి వేళల్లో తప్పనిసరిగా దోమతెరలు వాడాలని, శరీరం పూర్తిగా కప్పబడేలా దుస్తులు ధరించడం ద్వారా దోమకాటు నుండి రక్షణ పొందవచ్చని తెలిపారు.?త్వరిత చికిత్సలి చలితో కూడిన జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించి రక్త పరీక్ష చేయించుకోవాలని కోరారు.వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థినులు:'మలేరియా నిర్మూలనలో విద్యార్థుల పాత్ర' అనే అంశంపై నిర్వహించిన పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన విజేతలు మాధవి, రేణుక, ఇందిర, యశస్విని లకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు వేసవి సెలవుల్లో తమ గ్రామాల్లో ప్రజలకు మలేరియా నివారణపై అవగాహన కల్పించాలని సిద్దయ్య కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఉషారాణి, హెల్త్ సూపర్ వైజర్ రమేష్, విజయలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు శ్రీనివాసులు, రాజేశ్వరి, పాఠశాల ప్రిన్సిపల్ శారదమ్మ, ఏఎన్ఎం వసుంధర, ఆశా కార్యకర్త శివపార్వతి మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# పులివెందుల ఫుడ్ కళాశాల ఆధ్వర్యంలో పరిశ్రమ సందర్శన



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 21 పులివెందులలోని ఆహార సాంకేతిక కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం ఔత్సాహిక అభ్యర్థులకు కడపలోని యాంపుల్ ఫుడ్స్ పరిశ్రమలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఐ.సి.ఏ.ఆర్. షెడ్యూల్డ్ ఉప ప్రణాళిక ప్రాజెక్టులో భాగంగా చిరుధాన్యాల ప్రాసెసింగ్ విలువ జోడింపుపై నైపుణ్య అభివృద్ధి మరియు ఆహార రంగంలో వ్యవస్థాపకత అనే అంశంపై ఈ పరిశ్రమ సందర్శన జరిగింది.పులివెందుల మరియు వేంపల్లె మండలాలకు చెందిన ఎస్సీ కులాల ఔత్సాహిక యువత, రైతులకు ఆహార ప్రాసెసింగ్, ఉత్పత్తుల తయారీ,నిల్వ పద్ధతులు మరియు ప్యాకేజింగ్ విధానాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు.స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడానికి,సొంత సంస్థల స్థాపనలో ఎదురయ్యే సవాళ్లు మరియు వ్యాపార అవకాశాల గురించి నిపుణులు అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు.?ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఇంచార్జ్ ఇంజినీర్ నజ్మా మాట్లాడుతూ ఆహార ప్రాసెసింగ్ రంగంలో పరిశ్రమలను నెలకొల్పడం ద్వారా నిరుద్యోగులకు మెరుగైన ఉపాధి దొరుకుతుందని పేర్కొన్నారు. యాంపుల్ ఫుడ్స్ అధినేత ప్రేమానంద్ తన పారిశ్రామిక ప్రయాణంలో ఎదుర్కొన్న అనుభవాలను,సవాళ్లను అభ్యర్థులతో పంచుకుని వారిని ఉత్సాహపరిచారు.ఈ శిక్షణ తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, సొంతంగా యూనిట్లు ఏర్పాటు చేసుకోవడానికి ఇది దోహదపడుతుందని అభ్యర్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుడు ఎన్.వి. సుబ్బారెడ్డి,విద్యార్థులు ఉస్మాన్,సిసింద్ర,హర్షవర్ధన్, మారుతి,కళాశాల సిబ్బంది మరియు పులివెందుల, వేంపల్లె మండలాల అభ్యర్థులు పాల్గొన్నారు.

# శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఓరియంటల్ స్కూల్ గోల్డెన్ జూబ్లీ వేడుకలలో ఎంపీ

### - ప్రజలతో మమేకమైన అవినాష్ రెడ్డి





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 21

పులివెందులలోని శ్రీ మిట్ట మల్లేశ్వర ఓరియంటల్ హై స్కూల్ గోల్డెన్ జూబ్లీ వేడుకలకు జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాలలో భాగంగా ఓరియంటల్ స్కూల్ 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల సేవలను సాధించిన విజయాలను స్మరించుకుంటూ పాఠశాల సిబ్బంది మరియు పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా కొనసాగగా జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు నైతిక విలువలు, నిబద్ధత, అంకిత భావం తదితర సుగుణాలను అందించడంలో ఓరియంటల్ స్కూల్ యాజమాన్యం మరియు సిబ్బంది విజయం సాధించారని తెలియజేశారు. అంతకుముందు తన స్వగృహం వద్ద ఏర్పాటు చేసినటువంటి ప్రజా దర్బార్ కార్యక్రమాలలో జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ప్రజలతో మమేకమై పలు సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేశారు అదే విధంగా వాసవి కాలనీలో వెలసినటువంటి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షికోత్సవ వేడుకలకు ఆలయ కమిటీ ఆహ్వానం పలుకుగా తప్పక హాజరవుతానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో ఓరియంటల్ స్కూల్ యాజమాన్యం మరియు సిబ్బంది, మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వేముల మండల వైకాపా నాయకులు శ్రేణులు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ సభ్యులు మిట్ట హరి, పుల్లగూర సుధా మరియు గోపాల్, మురళి, వెంకటసుబ్బయ్య మరియు ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదరిస్తున్న ప్రజలకు అండగా ఉంటా

### - పులివెందుల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యం:
### - ప్రజా దర్బార్లో పులివెందుల టిడిపి ఇన్చార్జ్





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 21

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ఆదరిస్తున్న ప్రజలకు ప్రజా సమస్యలకు అనునిత్యం అండగా బీటెక్ రవి ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజా దర్బార్లో పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి భరోసా కల్పించారు. మంగళవారంపులివెందుల టీడీపీ కార్యాలయంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి 'ప్రజాదర్బార్' నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, ఆ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని ఈ సందర్భంగా బీటెక్ రవి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

### - బాలికలు పబ్లిక్ పరీక్షలలో జిల్లాస్థాయిలో మంచి ఫలితాలు సాధించాలి
### - వై ఎస్ వి ఆర్ ఎం కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 21బాలికలు ప్రభుత్వం అందించిన పాఠ్యపుస్తకాలను సద్వినియోగపరచుకుని రానున్న పబ్లిక్ పరీక్షలలో జిల్లాస్థాయిలో మంచి ఫలితాలు సాధించాలని పులివెందులలోని వై ఎస్ వి ఆర్ ఎం కళాశాలకళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం సర్వేపల్లి రాధాకృష్ణ మిత్ర పథకం క్రింద ప్రభుత్వం అందించిన పాఠ్యపుస్తకాలను వారు పంపిణీ చేస్తూ ప్రభుత్వం అందించే పథకాలను బాలికలు సద్వినియోగపరచుకొని తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని కోరుకుంటూ పాఠ్యపుస్తకాలను కళాశాలకు తీసుకువచ్చేందుకు శ్రమించిన లైబ్రేరియన్ రామసుబ్బయ్య కు ఉపాధ్యాయ సిబ్బంది మరియు ఉపాధ్యాయ తర సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ ఏం రామసుబ్బయ్య, అనిత, నాగేంద్రమ్మ, త్రివేణి, సుధాకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, బాల దస్తగిరి, రామయ్య, సత్యవతి, సమతా లక్ష్మీ, రమాదేవి, సునీత, పవన్ కుమార్, పుష్పరాజ్ మరియు బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ భావనతో, పురపాలక ప్రజలకు సేవలు అందిస్తా

**- సమస్య అని తెలిస్తే వెంటనే వస్తా**

**- టిడిపి నాయకుడు తూగుట్ల మధుసూదన్ రెడ్డి**





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 21

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో సమస్య అని తెలిస్తే,నిస్వార్థ భావనతో, పులివెందుల పౌరపాలక ప్రజల కోసం అనునిత్యం పాటుపడుతూ సేవలు అందిస్తానని టిడిపి నాయకుడు తుగుట్ల మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ,రాష్ట్ర తెదేపా కార్యదర్శి తూగుట్ల గుట్ల మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. గత రెండు రోజుల క్రితం రాజీవ్ గాంధీ కాలనీ , పార్నపల్లి రింగ్ రోడ్డు, సంబంధించిన కొంతమంది ప్రజలు కాలనీలో మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని ముఖ్యంగా వీధిలైట్లు కాలనీ చుట్టూ 'ఒక చెత్తాచెదారాలు తదితర మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్నామని ఆ కాలనీవాసులు మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే ఆయన సానుకూలంగా స్పందించి సమస్యల పట్ల మున్సిపల్ అధికారులతో మాట్లాడి అక్కడ కావాల్సిన మౌలిక వసతులను వెంటనే ఆయన దగ్గర ఉండి వాటిని చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ వీధిలైట్లు సంబంధించి రిపేర్ చేసే మిషన్ ఇప్పటివరకు మా కాలనీ లో లైట్ బిగించే వ్యానే రాలేదన్నారు.కాలనీలో నెలకొన్న సమస్యలను మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో మాకు అన్ని ఆయన స్వయంగా వచ్చి అప్పటికప్పుడే వీధిలైట్లు ,మౌలిక వసతులు సమస్యల పరిష్కారానికి కృషి చేశారని,తూ గుట్ల మధుసూదన్ రెడ్డికి కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తుగుట్ల మధు మాట్లాడుతూ పులివెందుల పౌరపాలక పరిధిలో సమస్య ఏదైనా తమ దృష్టికి వస్తే, సమస్యలు పరిష్కరించి దిశగా పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి ఆదేశాల మేరకు సమస్యలు లేని పురపాలక లక్ష్యంగా ముందుకెళ్తున్నామని. ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాణిక్యారావు ,శ్యామ్ నిఖిల్ ,వసంత్ బాబు, శిఖమని చిన్నా ,దేవాకుమార్ , దానియల్ , అక్రమ్ 'అంకలిరెడ్డి సుబ్బారెడ్డి,సంగీతమ్మ' రమీజా పాల్గొన్నారు

# దివ్యాంగుల చేతివృత్తుల శిక్షణా కేంద్రానికి ఆర్థిక సహాయం

**- స్వర్ణవ్యాపారి పట్టాభి**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 21

పులివెందులలోని ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో పట్టణ స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు చిలుకూరు పట్టాభి కుమార్తె హారిక జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాగభూషణం తదితరులు దివ్యాంగులతో కలిసి హారికకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తనకుమార్తె జన్మదిన సందర్భంగా, ప్రముఖస్వర్ణవ్యాపారి పట్టాభి, దివ్యాంగుల చేతివృత్తుల శిక్షణా కేంద్రానికి ఐదువేల రూపాయలు వితరణగా అందించారు. అనంతరం దివ్యాంగులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డా.ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు పట్టాభి రామయ్య, రిటైర్డ్ టీచర్ నాగభూషణం, టైలరింగ్ టీచర్ మల్లీశ్వరి, కుట్టు శిక్షణార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల ప్రాసెసింగ్- వ్యవస్థాపకత పై అవగాహన





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 21

పులివెందుల ఆహార సాంకేతిక కళాశాల వారి ఆధ్వర్యంలో "చిరుధాన్యాల ప్రాసెసింగ్, విలువ జోడింపుపై నైపుణ్య అభివృద్ధి మరియు ఆహార రంగంలో వ్యవస్థాపకత పై అవగాహన" అనే అంశం మీద పరిశ్రమ సందర్శన కార్యక్రమం జరిగింది. ఇది ఐ.సి.ఏ.ఆర్. షెడ్యూల్డ్ ఉప ప్రణాళిక ప్రాజెక్ట్ లో భాగంగా మూడవ గ్రూపుతో పరిశ్రమ సందర్శన కార్యక్రమం మంగళవారం ఏప్రిల్ 21న జరిగింది. ఈ మూడవ గ్రూపుతో పరిశ్రమ సందర్శన కార్యక్రమంలో భాగంగా పులివెందుల మరియు వేంపల్లె మండల పరిసర ప్రాంతాలకు చెందిన ఔత్సాహిక ఎస్సీ కులాల యువత, రైతులుని కడపలో ఉన్న యాంపుల్ ఫుడ్స్ పరిశ్రమకు తీసుకొని వెళ్ళి ఆహార ప్రాసెసింగ్ విలువ జోడింపు ఉత్పత్తులు తయారు చేయు విధానము, నిల్వ ఉంచే పద్ధతులు, ప్యాకేజింగ్ గురించి అవగాహన కల్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో విచ్చేసిన అభ్యర్థులకు సొంత సంస్థలను ప్రారంభించడానికి, వ్యాపార అవకాశాల గురించి, మరియు సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అవసరమైన సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఇంచార్జ్ ఇంజినీర్ నజ్మా మాట్లాడుతూ ఆహార ప్రాసెసింగ్, విలువ జోడింపు ఉత్పత్తులు తయారు చేసి, పరిశ్రమ నెలకొల్పుట ద్వారా నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యాంపుల్ ఫుడ్స్ అధినేత ప్రేమానంద్ ప్రాసెసింగ్ యూనిట్ ను ఉన్నత స్థాయికి తీసుకురావడానికి తను ఎదుర్కొన్న సవాళ్లను తెలియజేశారు. ఈ పరిశ్రమ సందర్శన కార్యక్రమం ఉపయోగకరమని విచ్చేసిన ఔత్సాహిక ఎస్సీ కులాల వారు పేర్కొన్నారు. ఈ మూడవ గ్రూపుతో పరిశ్రమ సందర్శన కార్యక్రమానికి కళాశాల ప్రాజెక్ట్ ఇన్చార్జ్ ఇంజినీర్ నజ్మా, అధ్యాపకుడు ఎన్.వి. సుబ్బారెడ్డి, పులివెందుల మరియు వేంపల్లె మండల పరిసర ప్రాంతాలకు చెందిన ఔత్సాహిక ఎస్సీ కులాల వారు, కళాశాల విద్యార్థులు ఉస్మాన్, సిసింద్ర, హర్షవర్ధన్, మారుతి మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్-సింగిల్ ప్లాస్టిక్ యూసెజ్ పై అవగాహనా

**- కమిషనర్ ముని కుమార్"**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 21

పులివెందుల నారాయణ స్కూల్ నందు "స్వచ్ఛ సర్వేక్షన్" ప్రోగ్రాంలో భాగంగా మరియు బ్యాన్ ఆఫ్ సింగిల్ ప్లాస్టిక్ యూసెజ్ పై ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమానికి పులివెందుల కమిషనర్ ముని కుమార్" హాజరయ్యారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్లాస్టిక్ ప్రధాన సమస్యగా మారిందని భవిష్యత్తులో మరింత ప్రమాదంగా మారక ముందే ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించిన్నట్లయితే దానిని అరికట్టడం పెద్ద సమస్య కాదని తెలిపారు. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా జ్యూట్, బ్యాగులు, గుడ్డ సంచులు,పేపర్ సంచులు విధిగా వాడాలని, బయటికి వెళ్ళేటప్పుడు వీటిని తీసుకెళ్లాలని సూచించారు . నాసిరకం ప్లాస్టిక్ అమ్మే దుకాణదారులకు, వ్యాపారస్తులకు ఫైన్లు వేస్తున్నామని ఇంకా పూర్తిగా అరికట్టే దిశగా అడుగులు వేస్తున్నామని అందులో భాగంగా ప్రతి దుకాణదారులకు చెత్త బయట పడవెయ్యకుండా, నిషేధిత ప్లాస్టిక్ అమ్మకుండా నోటీసులు కూడా జారీ చేస్తున్నామని తెలిపారు. పిల్లలకి సులువుగా అర్థమయ్యేందుకు అక్కడ ఏర్పాటు చేసిన మోడల్ ను చూపిస్తూ ఆయన చక్కగా వివరించారు. పగిలిపోయిన కుండలను పడవేయకుండ చెట్టుకు ప్రాణం పోసేవిగా తయారు చేయొచ్చని, పిల్లలు తీరిక సమయాలలో చెట్లను నాటే అలవాట్లను పెంపొందించుకోవాలని తెలిపారు. ఇంట్లో కుళ్ళిపోయిన కూరగాయలు, పండ్లు , టీ పౌడర్, గుడ్ల పెంకులు వాటిని సేంద్రియ ఎరువుగా మార్చి చెట్లకు వేచినట్లయితే చెత్త సమస్యగా మారదని చెత్తను వినియోగించుకోవడం నేర్చుకోవాలని తెలిపారు. అనంతరం మేనేజర్ "సతీష్ కమలాకర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కోటింగ్ కలిగిన ప్లేట్లలో భోజనం చేయడం శ్రేయస్కరం కాదని అరిటాకులు గానీ, ఆకులతో చేసిన ప్లేట్లు వినియోగించాలని తెలిపారు. అనంతరం పాఠశాల ఏ జి ఎమ్ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నాసిరకం కవర్లలో కట్టి ఇచ్చినటువంటి వేడి,వేడి "టీ" గాని,ఆహార పదార్థాలు తినడం ఆరోగ్యానికి మంచిది కాదని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ హరిత రెడ్డి మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు సమాజానికి హానిని కలిగించే వాటిని అరికట్టడంలో పిల్లల బాధ్యత మరువలేనిదని తెలియజేశారు. అనంత కమీషనర్ వినూత్నంగా విద్యార్థులతో మాట్లాడించే ప్రయత్నం చేశారు. చక్కగా మాట్లాడిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నగర ఇంచార్జి "శానిటరీ ఇన్స్పెక్టర్" నటరాజ్, శానిటేషన్ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలే రాష్ట్ర ప్రగతికి చోదక శక్తులు

**- మహిళల ఆర్థికాభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం**

**- భూమిరెడ్డి ఉమాదేవి**




పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 21

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా సాధికారత దిశగా అడుగులు వేగంగా పడుతున్నాయని, మహిళా పక్షపాతి అయిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే ఆడబిడ్డల అభివృద్ధి సాధ్యమని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి స్పష్టం చేశారు.పులివెందుల ఆర్‌డిఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గ్రామ సమాఖ్య అసిస్టెంట్లకు ఆమె స్మార్ట్ ఫోన్లను అందజేశారు.ఈ సందర్భంగా ఉమాదేవి మాట్లాడుతూమహిళలే రాష్ట్ర ప్రగతికి చోదక శక్తులు: గత ప్రభుత్వంలో మహిళా సంఘాలను విస్మరించారని, కానీ నేడు చంద్రన్న నేతృత్వంలో మహిళా సంఘాలకు పూర్వ వైభవం వస్తోందని ఆమె పేర్కొన్నారు.సాంకేతిక విప్లవం స్మార్ట్ పాలన - స్మార్ట్ మహిళ" అనే నినాదంతో ప్రతి మహిళా కార్యకర్తకు సాంకేతికతను చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయడంలో గ్రామ సమాఖ్యలు కీలక పాత్ర పోషించాలని, రాబోయే రోజుల్లో మహిళా లోకం మరింత ఉజ్వల భవిష్యత్తును చూడబోతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్‌డిఓ చిన్నయ్య , ప్రాజెక్ట్ మేనేజర్ ధనంజయ , నియోజకవర్గంలోని ఏడు మండలాల ఏపిఎంలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు మరియు మహిళా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రబులింజన్ సర్కార్ గా తయారైన డబులింజన్ సర్కార్.

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 21 కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే కూటమి అధికారంలో ఉండడం వల్ల డబులింజన్ సర్కార్ వల్ల ఆంధ్రప్రదేశ్ కు మేలు జరిగిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమిళనాడు ఎన్నికల ప్రచారంలో చెప్పడం హాస్యాస్పదమని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లిలో తులసి రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చెప్పింది నిజమే అయితే డబులింజన్ సర్కార్లో ఆంధ్రప్రదేశ్ కు సంజీవని లాంటి ప్రత్యేక హోదా ఎందుకు అమలు కాలేదు అని సూటిగా ప్రశ్నించారు. విభజన చట్టంలో సెక్షన్ 46 సబ్ సెక్షన్ 3 ప్రకారము రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ డబులింజన్ సర్కార్లో ఎందుకు అమలు కాలేదు.? విభజన చట్టంలో 13వ షెడ్యూల్ ప్రకారం కడప జిల్లాలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో సమీకృత ఉక్కు కర్మాగారం డబుల్ ఇంజన్ సర్కార్ లో ఎందుకు అమలు కాలేదు.? విభజన చట్టంలో 13వ షెడ్యూల్ ప్రకారము దుగ రాజపట్నం వద్ద మేజర్ ఓడరేవు డబుల్ ఇంజన్ సర్కార్లో ఎందుకు నిర్మించలేదు? విభజన చట్టంలో సెక్షన్ 94 సబ్ సెక్షన్ 3 ప్రకారము ఆంధ్రప్రదేశ్లో రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వము గ్రాంట్ రూపంలో నిధులు ఇవ్వాలి. డబుల్ ఇంజన్ సర్కార్ లో ఎందుకు ఇవ్వలేదని తులసి రెడ్డి ప్రశ్నించారు.విభజన చట్టంలో సెక్షన్ 90 . 12 సంవత్సరాలైనా ఎందుకు నత్తనడక సాగుతొందని తులసిరెడ్డి ప్రశ్నించారు. కాగ్ నివేదిక ప్రకారం 2023 -24 ఆర్థిక సంవత్సరంలో వైకాపా ప్రభుత్వ పాలనలో కేంద్రం నుండి రాష్ట్రానికి 34,698 కోట్ల రూపాయల గ్రార్ రాగా 2024 - 25 లో డబుల్ ఇంజన్ సర్కార్ లో కేవలం 20135 కోట్ల రూపాయలు మాత్రమే కేంద్రం నుండి గ్రాంట్ వచ్చింది.అనగా 1 4,5 6 3 కోట్ల రూపాయలు నిధులు తగ్గిపోయాయి. పైన పేర్కొన్న అంశాలను పరిశీలిస్తే డబుల్ ఇంజన్ సర్కార్ లో మేలు జరగకపోగా కీడు జరిగినట్లు స్పష్టంగా అర్థం అవుతుంది . డబుల్ ఇంజన్ సర్కార్ ట్రబుల్ ఇంజన్ సర్కార్ గా, డొక్కు ఇంజన్ సర్కార్గా తయారైనట్లు స్పష్టంగా అర్థం అవుతుందని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు.

# వేంపల్లె లో పెట్రోల్ కష్టాలు.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 21

వేంపల్లె లో మంగళవారం స్థానికంగా ఉన్న పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ కొరత కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురయ్యా వారు. వేంపల్లెలో స్థానిక పెట్రోల్ బంకుల్లో మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు పెట్రోల్ బంకులలో పెట్రోల్ మరియు డీజిల్ లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవ్వడం జరిగింది. స్థానికంగా ఉన్న కొంతమంది వాహనదారులు మరియు నిత్యం వాహనాల ద్వారా సరుకు రవాణా చేయు కొంతమంది చిరు వ్యాపారస్తులు డీజిల్ లేకపోవడం వల్ల అలాగే బతుకు జీవుడా అని మోటార్ సైకిల్ పై నిత్యం ప్రయాణించు చిరు ఉద్యోగులు వ్యాపారచులు ఇబ్బందులకు గురయ్యారు.

## రాకేష్ యాదవ్ కు శ్రద్ధాంజలి ఘటించిన తులసి రెడ్డి.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్21కడప జిల్లా, పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం, వేంపల్లి మండలం, చింతలమడుగు గ్రామానికి చెందిన నల్ల మేకల రామస్వామి మనుమడు నల్ల మేకల రాకేష్ యాదవ్ సోమవారం నెల్లూరు --ముత్తుకూరు రహదారిపై రోడ్డు ప్రమాదంలో స్వర్గస్తులయ్యారు. రాకేష్ యాదవ్ ముత్తుకూరు లోని ఓ కళాశాలలో ఫార్మా డి మూడవ సంవత్సరం చదువుతున్నాడు. మంగళవారం రాకేష్ యాదవ్ పార్థివదేహానికి చింతల మడుగు పల్లిలో రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,నామా వినయ్ తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు. రాకేష్ పవిత్ర ఆత్మకు ప్రశాంతిని ప్రసాదించాలని పరమేశ్వరుని ప్రార్థించారు.ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు.

## దక్షిణ కొరియాలో ఘనంగా నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**- గ్లోబల్ వేదికపై...గ్లోబల్ లీడర్ బర్త్ డే వేడుకలు**

**- వరల్డ్ క్లైమేట్ సిటీస్ ఫోరం వేదికగా 30 దేశాల ప్రతినిధుల సమక్షంలో కేక్ కట్ చేసిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి**



తిరుపతి కదిలించే వార్త 21 ఏప్రిల్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు దక్షిణ కొరియాలోని యెసు నగరంలో ఘనంగా నిర్వహించారుఈ జన్మదిన వేడుకలు తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ దేశాల ప్రతినిధులు, నారా చంద్రబాబు నాయుడు జన్మదిన శుభాకాంక్షలు గ్లోబల్ లీడర్ గా ఆయన దూరదృష్టిని కొనియాడారు.అంతర్జాతీయ స్థాయిలో అమరావతి నగరాన్ని నిర్మాణం చేపడుతున్న ఆయన విజన్ ను అభినందిస్తూ,ప్రశంసించారుఅంతర్జాతీయ వేదికపై ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సుస్థిరమైన రాజధాని అమరావతి నిర్మాణం ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ: ప్రపంచ స్థాయి సదస్సులో సుమారు 30 దేశాల ప్రతినిధుల సమక్షంలో మన ప్రియతమ ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు విజన్ ఉన్న నాయకుడిగా చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ స్థాయిలో ఉన్న గుర్తింపునకు ఈ వేడుకే నిదర్శనమని ఈ సందర్భంగా ఉద్ఘాటించారు

# రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలి

**- జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్.వి.ప్రవీణ్ కుమార్**

**- విజయవంతంగా శిక్షణ ముగింపు కార్యక్రమం**



**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 21:**
పులివెందుల పట్టణంలోని ఏపీ కార్ల్ వేదికగా ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం విజయవంతంగా ముగిసింది.ఈ ముగింపు కార్యక్రమానికి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (డీపీఎం) ఎస్.వి.ప్రవీణ్ కుమార్ హాజరై,ఐ.సి.ఆర్.పి లకు మరియు సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.కరువు ప్రభావాన్ని తగ్గించడానికి మరియు రైతుల సాగు విధానంలో మార్పులు తీసుకురావడానికి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని డీపీఎం కోరారు. ముఖ్యంగా రైతుల బీడు భూములలో నష్టం కలగకుండా ఏ రకమైన మోడల్స్ వేయాలనే అంశంపై సిబ్బందికి అవగాహన కల్పించారు.ఆఫ్ మూన్ మోడల్ వేసే రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా ప్రయోజనం చేకూరుతుందని,దీనిని క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.ప్రతి రైతు చేత తప్పనిసరిగా పీఎండీఎస్ (వర్షాలకు ముందు పొడి విత్తుట) వేయించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం వసంతకుమారి, ఎన్.ఎఫ్.ఏ నరసింహారెడ్డి, మేరీ,చంద్రమౌలేశ్వర్ రెడ్డి, ట్రైనర్లు భాస్కర్ రెడ్డి,ప్రతాప్, సునీల్,వీరనారాయణ గంగిరెడ్డి,చంద్రమ్మ,నూర్జహాన్, మాధవి మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# పులివెందులకు చేరుకున్న వైఎస్ జగన్ కి పార్టీ శ్రేణుల ఘనస్వాగతం

**- నేడు నియోజకవర్గ పరిధిలో పర్యటించనున్న జగన్**



**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 21:**
వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మూడు రోజుల కడప జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం సాయంత్రం పులివెందులకు చేరుకున్నారు. జిల్లావ్యాప్తంగా వైసీపీ శ్రేణులు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘనస్వాగతం పలికారు.పర్యటనలో భాగంగా నేడు ఉదయం వైఎస్ జగన్ పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు.ఉదయం 9 గంటలకు పులివెందులలోని తన నివాసం నుంచి రోడ్డు మార్గాన లింగాల మండలం ఇప్పట్ల గ్రామానికి బయలుదేరి వెళతారు.ఇటీవలే మరణించిన వైఎస్సార్సీపీ సీనియర్ నేత దివంగత సుధాకర్ రెడ్డి నివాసానికి చేరుకుని,ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తారు.అనంతరం సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పనున్నారు. మాజీ సీఎం పర్యటన నేపథ్యంలో లింగాల మండలం మరియు ఇప్పట్ల గ్రామంలో వైఎస్సార్సీపీ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేశాయి. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు తిరుపతి జిల్లా యంత్రాంగం బస్సు యాత్ర

**- జిల్లాలో 48 బ్లాక్ స్పాట్ల ను గుర్తించి -- 60 రోజుల్లో సవరణ చర్యలు**

**- రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జీరో డెత్ పాలసీ లక్ష్యంగా వచ్చే రెండు నుంచి మూడు నెలల్లో అన్ని బ్లాక్ స్పాట్లను 100 శాతం సరిదిద్దే చర్యలు తీసుకుంటాం**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**

**- వాహనదారులు స్వయంగా క్రమశిక్షణతో ఉండి, ఓవర్ స్పీడ్ చేయకుండా, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయి.**

**- జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు**



**తిరుపతి రూరల్ కదిలించే వార్త 21 ఏప్రిల్**
తిరుపతి, జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు తిరుపతి జిల్లా యంత్రాంగం వినూత్న కార్యక్రమంగా ప్రత్యేక బస్సు యాత్రను చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.మంగళవారం ఉదయం శిల్పారామం నందు రోడ్డు భద్రత - బస్సుయాత్ర పై జిల్లా ఎస్పీ, ఆర్ అండ్ బి, రవాణా శాఖ, నేషనల్ హైవే సంబంధిత కలిసి విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా నమోదవుతున్న జిల్లాల్లో తిరుపతి, నెల్లూరు, చిత్తూరు జిల్లాలు ముందున్నాయని చెప్పారు. తిరుపతి జిల్లాలో సగటున ప్రతి సంవత్సరం 550 నుంచి 560 మంది వరకు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, జిల్లాలో జాతీయ రహదారుల విస్తరణ, తిరుమల దర్శనానికి రోజురోజుకు పెరుగుతున్న భక్తుల రాక, లాంగ్ డిస్టెన్స్ ప్రయాణాలు, ఓవర్ స్పీడింగ్, విశ్రాంతి లేకుండా డ్రైవింగ్, హెల్మెట్ వినియోగం లోపం, సిగ్నల్ జంపింగ్, లేన్ క్రాసింగ్ వంటి కారణాల వల్ల ప్రమాదాలు ఎక్కువవుతున్నాయని అన్నారు.గత సంవత్సరంలో రెండు లేదా అంతకంటే ఎక్కువ ప్రాణాంతక లేదా తీవ్ర ప్రమాదాలు జరిగిన ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి, జిల్లా వ్యాప్తంగా మొత్తం 48 బ్లాక్ స్పాట్లను గుర్తించామని, ఈ ప్రాంతాలను పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, ఆర్ ఌ బి, పంచాయతీరాజ్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి రెండు బస్సుల్లో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం వరకు ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రతి బ్లాక్ స్పాట్ వద్ద ప్రమాదాలకు దారితీసే స్ట్రక్చరల్ లోపాలు, రహదారి సమస్యలు, స్థానిక పరిస్థితులు విశ్లేషించి, స్థానిక ప్రజలు, వ్యాపారులు, నివాసితుల అభిప్రాయాలను కూడా సేకరిస్తున్నామని తెలిపారు. తాత్కాలిక మరియు శాశ్వత చర్యలను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన అమలు చేయనున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జీరో డెత్ పాలసీ లక్ష్యంగా వచ్చే రెండు నుంచి మూడు నెలల్లో అన్ని బ్లాక్ స్పాట్లను 100 శాతం సరిదిద్దే చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఇందులో భాగంగా బ్లింకర్స్, రంబుల్ స్ట్రిప్స్, హెచ్చరిక బోర్డులు, రేడియం స్టిక్కర్లు, ట్రాఫిక్ సిగ్నలింగ్ వంటి భద్రతా చర్యలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. లాంగ్ డిస్టెన్స్ ప్రయాణికుల కోసం జాతీయ రహదారుల వెంట తగిన రెస్ట్ ఏరియాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడింగ్ నియంత్రణకు ఆల్కహాల్ మీటర్లు, స్పీడ్ గన్స్ వినియోగాన్ని పెంచుతున్నామని చెప్పారు.రాత్రి వేళల్లో అనధికారిక ప్రదేశాల్లో భారీ వాహనాలను నిలిపివేయడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో, ట్రక్కులను నిర్దేశిత ట్రక్ బే లైన్లలో మాత్రమే నిలిపేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ బస్సు యాత్ర అనంతరం 60 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేసి ప్రమాదాలను గణనీయంగా తగ్గించే దిశగా జిల్లా యంత్రాంగం, ఎస్పీ మరియు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు మాట్లాడుతూ.ఒకవైపు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ. ఈ రోజు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సు యాత్రలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పాల్గొంటూ, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నామన్నారు. ప్రతి ప్రాంతంలో తక్షణం తీసుకోవాల్సిన తాత్కాలిక చర్యలు, దీర్ఘకాలికంగా చేపట్టాల్సిన శాశ్వత పరిష్కారాలను గుర్తిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ సూచించిన 50 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తాత్కాలిక పరిష్కారాలను వెంటనే అమలు చేసి, శాశ్వత పరిష్కారాల కోసం జాతీయ రహదారి సంస్థలతో చర్చలు జరిపి అండర్‌పాసులు, బ్లింకర్లు వంటి అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణలో కేవలం పోలీస్ శాఖ.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, పోలీస్ శాఖ, రవాణా శాఖ, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి నేషనల్ హైవే వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి కలెక్టరేట్‌లో ఘనంగా '8వ పోషణ్ పక్షోత్సవాలు



**తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 21 ఏప్రిల్**
తిరుపతి కలెక్టరేట్ కార్యాలయంలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పిల్లలు, గర్భిణులు, బాలింతలు మరియు కౌమార దశలోని బాలికలలో పౌష్టికాహార లోపాన్ని నివారించి, వారిలో ఆరోగ్య సంబంధిత అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఏప్రిల్ 9 నుండి 23 వరకు జరుగుతున్న '8వ పోషణ్ పక్షోత్సవాల జిల్లా స్థాయి కార్యక్రమం తిరుపతి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి వసంత బాయి ఈ సందర్భంగా మాట్లాడుతూ .. "తల్లీ మరియు శిశు పోషణ" ఇతివృత్తంపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. అందులో భాగంగా 'పోషణ్ పై చర్చ' ద్వారా గర్భిణుల ఆహారం, ఏఎన్‌సీ (ANC) ప్రాముఖ్యత, పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించడంపై తల్లులకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే "అంగన్‌వాడీల బలోపేతానికి సమాజ మద్దతు" గురించి వివరిస్తూ.. కేంద్ర మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన 'పంఖుడి పోర్టల్' (Pankhudi Portal) లో నమోదును ప్రోత్సహించాలని, సీఎస్ఆర్ ద్వారా అంగన్వాడీలకు ఆట వస్తువులు, అభ్యాస సామగ్రి విరాళంగా ఇచ్చేలా దాతలను సమీకరించాలని, అలాగే పుట్టినరోజులు వంటి వేడుకలను అంగన్వాడీ కేంద్రాల్లో జరుపుకునేలా ప్రజలను ప్రేరేపించాలని కోరారునోడల్ ఆఫీసర్ శ్రీమతి వాసంతి మరియు వైద్యురాలు డాక్టర్ ప్రభవి మాట్లాడుతూ.. "మెదడు అభివృద్ధికి ప్రారంభ దశ ప్రేరణ (0–3 సంవత్సరాలు)" ప్రాముఖ్యతను వివరించారు. నవచేతన ఫ్రేమ్‌వర్క్ ఆధారంగా పిల్లల్లో సులభ ప్రేరణ పద్ధతులు, భాషా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అలాగే అంగన్వాడీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పిల్లల ఎదుగుదల దశలను తల్లిదండ్రులకు వివరించాలని తెలిపారు. ఆరోగ్యపరంగా.. జంక్ ఫుడ్ వల్ల కలిగే అనర్థాలు, గర్భిణుల కోసం ప్రత్యేక ఏఎన్‌సీ క్యాంపులు, మరియు పౌష్టికాహారం–అభివృద్ధి అనుసంధానంపై దృష్టి సారిస్తూ ప్రత్యేక గ్రామ ఆరోగ్య, పారిశుద్ధ్య, పోషణ కార్యక్రమాల (ఎసూచీణం) నిర్వహణ అత్యంత ఆవశ్యకమని వైద్యపరమైన సలహాలు ఇచ్చారు.టాటా ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీమతి అమరావతి మాట్లాడుతూ.. "ఆట ఆధారిత విద్య (3–6 సంవత్సరాలు)" మరియు "స్క్రీన్ టైమ్ తగ్గించడంలో తల్లిదండ్రుల పాత్ర" అనే అంశాలపై దిశానిర్దేశం చేశారు. తక్కువ ఖర్చుతో ఇంట్లోనే విద్యా బొమ్మలు ఫ్లాష్ కార్డులు, పజిల్స్) తయారు చేయడంపై తల్లిదండ్రులకు శిక్షణ ఇవ్వాలన్నారు. పిల్లలను మొబైల్ స్క్రీన్‌లకు దూరంగా ఉంచేందుకు "నో–స్క్రీన్ అవర్" ఈ కార్యక్రమంలో సీడీపీఓలు శ్రీమతి ఉమామహేశ్వరి, శ్రీమతి జ్యోతి కిరణ్, శ్రీమతి సంధ్య, ఐసీడీఎస్ (ICDS) సూపర్ వైజర్లు, ఏఎన్ఎంలు (ANMs), మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. వీరంతా స్థానికంగా లభ్యమయ్యే వస్తువులతో పోషకాహార వంటకాల ప్రదర్శన (Recipe Demonstration), పోషణ్ ర్యాలీలు మరియు సమాజ భాగస్వామ్యంతో పోషణ్ మేళా నిర్వహణలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# టీటీడీకి ద్విచక్ర వాహనం విరాళం

**తిరుమల కదిలించే వార్త 21 ఏప్రిల్**తిరుపతికి చెందిన వి.ఎన్.మొబైల్స్ సంస్థ మంగళవారం టీటీడీకి రూ.95 వేలు విలువైన ఫ్రాన్స్మిన్ ఈవీ ద్విచక్ర వాహనాన్ని విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ వ్యవస్థాపకులు . అప్పల నాయుడు, శ్రీ వెంకట రమణలు శ్రీవారి ఆలయం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి సూపరింటెండెంట్ శ్రీ శ్రీనివాసులుకు వాహనం తాళాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఐ శ్రీ కృష్ణయ్య పాల్గొన్నారు.



## యర్రావారిపాల్యం మండలం నెరబైలు పంచాయతీ పులిబోనుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మల్లాలమ్మ దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని



తిరుపతి రూరల్ కదిలించే వార్త 21 ఏప్రిల్
చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గ్రామంలో జరిగిన అమ్మవారి మొదటి దేవరకు ప్రత్యేక ఆహ్వానం పలికిన ఆలయ కమిటీ సభ్యులు.మల్లాలమ్మ దేవాలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరినీ అభినందించిన ఎమ్మెల్యే. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే పూర్ణకుంభ స్వాగతం పలికిన దేవాలయ అర్చకులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి . ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని... ముక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే పులివర్తి నానికార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవ చేయడం అదృష్టం టిటిడి ఈవో ఎం. రవిచంద్ర

**- ఘనంగా జాతీయ పౌర దినోత్సవం నిర్వహణ**




తిరుమల కదిలించే వార్త 21 ఏప్రిల్. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు శ్రీ వి. వీరబ్రహ్మం, డా. ఎ. శరత్, సివిఎస్వో శ్రీ కె.వి. మురళీకృష్ణ మరియుఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, భక్తులకు ఆధ్యాత్మిక భావంతో పాటు సమిష్టి భావనతో ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. జాతీయ పౌర దినోత్సవం కేవలం సివిల్ సర్వీసెస్ ఉద్యోగులకే కాకుండా ప్రతి ఒక్కరికీ సంబంధించినదని తెలిపారు. అందరూ స్వయం అనుభూతితో పనిచేయాలని సూచించారు.చట్ట పరిపాలన సూత్రాలను పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ, క్షేత్ర స్థాయి అనుభవాలను వినియోగించుకుంటూ వ్యవస్థలను బలోపేతం చేయాలని సూచించారు. టిటిడిలో అభిప్రాయాల సేకరణ విధానం ద్వారా భక్తులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు.నిరంతరం శిక్షణ అవసరమని, మంచి ఫలితాల కోసం జ్ఞానం తో పాటు అనుభవం కూడా అవసరమని అన్నారు. ఉద్యోగులు ఎప్పటికప్పుడు తమను తాము మెరుగుపరుచుకుంటూ నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిటిడి సీఈ టి.వి. సత్యనారాయణ, డిప్యూటీ ఈవోలు, ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధిపతులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## యూరేనియం నిర్వాసితుల నియామకాల్లో పక్షపాతం వద్దు..

**- భూ నిర్వశితులందరికి తక్షణమే ఉద్యోగాలు ఇవ్వాలి :**


**- పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి**



వేముల కదిలించే వార్త ఏప్రిల్ 21
యూరేనియం ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన రైతు కుటుంబాలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం ఉద్యోగాలు కల్పించాలని స్పష్టం చేస్తున్నాము. గత పాలకుల కనుసన్నల్లో మెలుగుతూ ఈసీ ఐ ఎల్ ఉద్యోగి నవీన్ కుమార్ రెడ్డి కేవలం ఎంపీ అవినాష్ రెడ్డికి కొమ్ముకాస్తూ, ఒక రాజకీయ పార్టీ వారి తరపున మాత్రమే ఉద్యోగాలు ఇవ్వడం చాలా తప్పు అని బి టెక్ రవి పులివెందుల ఆర్డీఓ ని ఆదేశించడం జరిగింది. జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ నిర్వహించినప్పుడు వచ్చే పారదర్శకమైన జాబితా ఆధారంగా మాత్రమే నియామక ప్రక్రియ చేపట్టాలని, అప్పటి వరకు ఎలాంటి నియామకాలను పరిగణనలోకి తీసుకోవద్దని అధికారులకు సూచించాము. అధికారులు పాత పద్ధతులు వీడి, ప్రభుత్వ నిబంధనలకు లోబడి పనిచేయాలి, లేని పక్షంలో చర్యలు తప్పవు. అదేవిధంగా యూరేనియం ప్రభావంతో తీవ్రంగా నష్టపోతున్న కొట్టాల గ్రామ తరలింపుపై అధికారులు తక్షణమే స్పష్టతనిచ్చి, నిర్వాసితులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల మండల టిడిపి నాయకులు పార్థసారథి రెడ్డి ఇతర టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా శాఖలో జరుగుతున్న అవినీతి పై విచారణ జరపాలి ...

**- ఆర్ ఎస్ యు జాతీయ అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి**




కడప ఏప్రిల్ 21 కదిలించే వార్త
రాష్ట్రవ్యాప్తంగా విద్యాశాఖలో జరుతున్నా అవినీతిపై సమగ్ర విచారణ జరపాలని రేవల్యూ షనరి విద్యార్థి సంఘం ( ఆర్ ఎస్ యు)ఆధ్వర్యంలో మంగళగిరి విద్యాభవన్ లో విద్యా శాఖ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జాతీయ అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విద్యాశాఖ అధికారులు సీఆర్పీలను అడ్డం పెట్టుకొని వారిద్వారా అనుమతి లేని ప్రైవేటు విద్యాసంస్థలు కార్పొరేట్ విద్యా సంస్థలు దగ్గర వేలకు వేల రూపాయలు వసూలు చేసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో వందల సంఖ్యలో ప్లే పాఠశాలలు ఎటువంటి నిబంధనలు లేకుండా కొంతమంది విద్యాశాఖ అధికారుల సహకారంతో గత రెండు మూడు సంవత్సరాలుగా ఎటువంటి అనుమతులు లేకుండా నడుస్తున్నాయని విద్యార్థి సంఘాలుగా ఎన్ని పోరాటాలు చేసినా కేవలం కంటి తుడుపు గా నోటీసు ఇచ్చి వదిలేస్తున్నారని వారు తెలిపారు. విద్యాశాఖలో అవినీతి అధికారులు ఉండటంవల్ల ప్రభుత్వం నిబంధనలను వ్యతిరేకంగా సంవత్సరాలు తరబడి ఎటువంటి అనుమతులు లేకుండా దర్జాగా లక్షల రూపాయల ఫీజులు వసూలు చేసుకుంటూ పాఠశాల నిర్వహణ జరుగుతుందని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం,రాష్ట్రస్థాయి విద్యాశాఖ అధికారులు విద్యాశాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలు పై సమగ్ర విచారణ జరిపి ప్రతిష్టమైన విద్యాశాఖను తయారు చేయాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘురామిరెడ్డి, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ చౌదరి, గుంటూరు జిల్లా అధ్యక్షులు నరేష్ నాయుడు, విశాఖ జిల్లా అధ్యక్షులు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద దస్తగిరి హత్య కేసు నేపథ్యంలో మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి కుటుంబం సంచలన ఆరోపణలు చేసింది...



కడప ఏప్రిల్ 21 కదిలించే వార్త

పెద్ద దస్తగిరి హత్య కేసు నేపథ్యంలో మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి కుటుంబం సంచలన ఆరోపణలు చేసింది. మంగళవారం అంగడి వీధిలోని తమ నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో నిత్యానంద రెడ్డి భార్య బండి దీప్తి రెడ్డి మాట్లాడుతూ ఈ కేసును రాజకీయంగా మలిచారని ఆరోపించారు.గత వారం రోజులుగా హత్య కేసు రాజకీయ రంగు పులుముకుందని, తన భర్తను లక్ష్యంగా చేసుకుని హత్యకు కుట్ర పన్నారని కథలు అల్లుతున్నారని విమర్శించారు. ఇటీవల రాత్రి సమయంలో పోలీసులు సెర్చ్ వారెంట్‌తో తమ ఇంటిని తనిఖీ చేశారని తెలిపారు. రాజకీయంగా ఎదుగుతున్న నిత్యానంద రెడ్డిని అణగదొక్కడానికే కేసులో ఇరికిస్తున్నారని పేర్కొన్నారు.దస్తగిరి ఇంట్లో వందల కోట్ల రూపాయల డాక్యుమెంట్లు ఉన్నాయని ప్రచారం జరుగుతోందని... ఆ డాక్యుమెంట్లలో తన భర్తకు సంబంధం ఉంటే పోలీసులు నిరూపించాలని సవాల్ విసిరారు. ఆ విషయాలను మీడియాకు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్పీ బాలస్వామి రెడ్డి ప్రవర్తనపై కూడా ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో ట్రాఫిక్ డీఎస్పీగా ఉన్న సమయంలో తన కారు నెంబర్ ప్లేట్ విషయంలో దురుసుగా ప్రవర్తించారని, తాజాగా ధర్నా సందర్భంగా కూడా అనుచితంగా మాట్లాడారని ఆరోపించారు. ఈ విచారణ అధికారి ఉన్నంతవరకు తమకు న్యాయం జరగదని పేర్కొన్నారు.తన భర్తపై ఉన్న కేసులు క్రిమినల్ కేసులు కాకుండా సివిల్ కేసులేనని, సమైక్యాంధ్ర ఉద్యమం సమయంలో నమోదైన కేసులేనని చెప్పారు. కొంతమంది పత్రికలు నిరాధార ఆరోపణలు ప్రచారం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇక తమ ఇంట్లో పనిచేసే రాజు అనే వ్యక్తిని పోలీసులు బలవంతంగా తీసుకెళ్లి బెదిరించారని ఆరోపించారు. దర్యాప్తు సరైన దిశలో జరగడం లేదని, ముద్దాయిల నుండి బలవంతంగా స్టేట్‌మెంట్లు తీసుకుంటున్నారని విమర్శించారు. పోలీసులపై గౌరవం ఉన్నప్పటికీ, ఈ కేసును రాజకీయ కోణంలో కాకుండా నిష్పాక్షికంగా విచారించాలని, దర్యాప్తు తీరుపై ఉన్నతాధికారులు పునఃసమీక్ష చేయాలని డిమాండ్ చేశారు.

## బిజెపి నాయకులు చెక్కభజన బృందాల గురువులతో రౌండ్ టేబుల్ సమావేశం



కడప ఏప్రిల్ 21 కదిలించే వార్త

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా రాయలసీమ జోన్‌కు సంబంధించి కడప జిల్లాలో రాష్ట్రస్థాయిలో చెక్కభజన పోటీల నిర్వహణకు సంబంధించిన సమీక్షా సమావేశం కడప జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు డా. పుట్టిక వెంకటరమణ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర జిల్లా పదాధికారులు, బిజెపి ముఖ్య నాయకులు, చెక్కభజన బృందాల గురువులతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, పోటీల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు మరియు భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ హాజరై మార్గనిర్దేశం చేయగా, జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా ఎస్సి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాలు ప్రేమ్ కుమార్ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదయ్, మార్క్ఫెడ్ డైరెక్టర్ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి, ఎస్సీ మోర్చా కార్యదర్శి బత్తల శ్రీనివాసులు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి అనంత కేశవ్ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సమావేశం ద్వారా రాష్ట్రస్థాయి చెక్కభజన పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.

## క్రీడలతో శారీరిక మానసిక ఉల్లాసం...

**- క్రికెట్ టోర్నీ నిర్వాహనకు ఐడిసి డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ రూ. 10 వేలు వితరణ..**



అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 21 :


క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం ఏర్పడడమే కాకుండా నాయకత్వ లక్షణాలు మరింత బలోపేతం అవుతాయని, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆధ్వర్యంలో గత పది రోజులుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా 40 క్రికెట్ జట్లు ఈ టోర్నీలో పాల్గొంటున్నాయి. క్రికెట్ టోర్నీ నిర్వహణ ఖర్చులకు జనసేన పార్టీ పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ ఇచ్చిన మాట మేరకు మంగళవారం పుట్టపర్తి జనసేన పార్టీ కార్యాలయంలో రూ. 10 వేల నగదును సూరి రాయల్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఐడీసీ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ... జనసేన పార్టీ తోపాటు కూటమి ప్రభుత్వం ఎప్పుడు క్రీడలను ప్రోత్సహిస్తుందన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకుని, క్రీడా స్ఫూర్తితో మరింత నైపుణ్యాన్ని ప్రదర్శించాలని ఆయన క్రీడాకారులకు సూచించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నాయకులు తోట అనిల్ కుమార్, సంకు మహేష్, నాయని భాస్కర్, బోడపాటి సాయికుమార్, వెంకీ రామాంజనేయులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి ఎంపోరియం, ఆప్కో షోరూమ్ లను పరిశీలించిన మంత్రి సవిత తో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్





అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 21 :






అనంతపురం నగరంలోని లేపాక్షి ఎంపోరియం, ఆప్కో షోరూమ్ లను బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు శ్రీమతి సవిత తో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా షోరూంలో జరుగుతున్న అమ్మకాలు, వస్త్రాల నాణ్యత, వినియోగదారుల స్పందన వంటి అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కస్టమర్లను మర్యాదపూర్వకంగా స్వాగతిస్తూ, వారికి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అలాగే చేనేత ఉత్పత్తుల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేస్తూ, సేల్స్ పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జేఈఈ ఫలితాల్లో ఆలఇండియా ర్యాంకులతో 'తేజ' ప్రభంజనం

**- జేఈఈ అడ్వాన్స్‌డ్ కు 27 మంది విద్యార్థులు ఎంపిక**

**- విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించిన కళాశాల యాజమాన్యం**




అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 21 :

జూనియర్ కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరం నుంచి వరుసగా ప్రతి ఏడాది జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంక్ లు క్రమం తప్పకుండా ప్రతి ఏటా సాధిస్తూ అనంతపూర్ జిల్లా కీర్తి ప్రతిష్టలను జాతీయ స్థాయిలో ఇనుమడింపజేస్తున్న విద్యార్థులకు, తమ మీద నమ్మకం ఉంచి ఇంతటి ఘన విజయాలకు సహకరిస్తున్న తల్లి తండ్రులు, శ్రేయోభిలాషులకు తేజా కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేసింది. ఇటీవల ఇంటర్ ఫలితాల్లో స్టేట్ టాప్ ర్యాంక్‌లు, నేడు జేఈఈ ఫలితాల్లో జాతీయస్థాయిలో ర్యాంకులు రావడం తమకు మరింత బాధ్యతను పెంచాయని తేజ విద్యాసంస్థల డైరెక్టర్ తేజేశ్వర రెడ్డి తెలిపారు. జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో భార్గవి ఆల్ ఇండియా 232 వ ర్యాంక్, అఖిల 976, అన్వేష్-4005, జశ్వంత్ నాయక -4024, వికాస్-17998, భరణి-19312, ఇందు వర్ధన్ రెడ్డి-29951, తేజ -34992, నారాయణ రెడ్డి-39664, అరుణ్ కుమార్-43372, లాలూ ప్రసాద్ నాయక్-44176 లాంటి అత్యుత్తమ ర్యాంకులు 27 మంది విద్యార్థులు సాధించి జేఈఈ అడ్వాన్స్‌డ్ కు అర్హత సాధించారని తెలిపారు. అనంతరం చైర్‌పర్సన్ ఉమా దేవి మాట్లాడుతూ.. కళాశాల స్థాపించిన మూడేళ్లలోనే తమ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల కృషి, నిష్ణతులయిన అధ్యాపకుల బోధన కారణంగానే తమ కళాశాలకు ఇంతటి విజయం సాధ్యమైందన్నారు. భవిష్యత్తులోను మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. తమ కళాశాలపై నమ్మకం ఉంచిన విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల తేజ విద్యాసంస్థల డైరెక్టర్ తేజేశ్వర్ రెడ్డి, చైర్పర్సన్ ఉమాదేవి, సీఈఓ అనిల్ కుమార్, అకాడమిక్ డైరెక్టర్లు సాయి చైతన్య, నేత్ర వాణి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్లు రాజశేఖర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, ప్రిన్సిపల్ లు పెద్ది రెడ్డి, వహీద్ ఖాన్, ఫాతిమా.. విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. తమ పిల్లలు అత్యుత్తమ మార్కులు సాధించడం పట్ల తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ విద్యాసంస్థల అధ్యాపక బృందాన్ని యాజమాన్య కృషిని కొనియాడారు.

# సీడబ్ల్యూఏ నూతన కమిటీ ఎన్నిక

**- సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తాం**


**- నూతన అధ్యక్షులు మోహన్‌బాబు**




అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 21 :

కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ అనంతపురం (సీడబ్ల్యూఏ) జిల్లా నూతన కమిటీని మంగళవారం స్థానిక రాయుడు ఇన్ ఫంక్షన్ హాలులో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ ఎంపికకు బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల నాగిరెడ్డి, స్టేట్ వైస్ చైర్మన్ వెంకటనాగిరెడ్డి హాజరయ్యారు. నూతన జిల్లా అధ్యక్షులుగా మోహన్‌బాబు, గౌరవ అధ్యక్షునిగా లింగప్ప, చిన్న హనుమంతులను ఎన్నుకున్నారు. అలాగే వైస్ ప్రెసిడెంట్‌గా హనుమంతరెడ్డి, కోశాధికారిగా గోవిందను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మోహన్‌బాబు మాట్లాడుతూ.. 2018 సంవత్సరంలో ప్రారంభమైన కాంట్రాక్టర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. సంఘంలోని అనేక మంది సభ్యులకు అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు ఆర్థిక సహాయం అందించడంలో ముందుందని ఆయన పేర్కొన్నారు. విజయవాడలో వరద బీభత్సం సృష్టించినప్పుడు కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి తమవంతుగా ఆర్థిక సాయం అందించి చేయూతనిచ్చమన్నారు. కాంట్రాక్టర్ సంక్షేమ సంఘం సబ్కా సంఘంలో విలీనమైన తరువాత వారి సహాయ సహకారాలు ద్వారా రానున్న రోజుల్లో ప్రభుత్వంతో జరగబోయే కార్యక్రమాలు, అసోసియేషన్ సభ్యులకు సంబంధించిన సంక్షేమానికి సంబంధించి అనేక కార్యక్రమాల రూపొందించి ముందుకు తీసుకుపోతామని మోహన్ బాబు పేర్కొన్నారు. అనంతరం అతిథులుగా హాజరైన బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల నాగిరెడ్డి, స్టేట్ వైస్ చైర్మన్ వెంకటనాగిరెడ్డి తదితరులను సన్మానించారు. కార్యక్రమంలో సబ్కా రాష్ట్ర కమిటీ స్టేట్ కో ఆర్డినేటర్ శివకుమార్, సబ్కా కర్నూలు అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, బిల్డర్స్ అసోసియేషన్, సబ్కా అనంతపురం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల స్టడీ లీవ్ ను అమలుపరచండి : రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ REF



అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 21 :

మన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ అనంతపురం పట్టణానికి విచ్చేసిన సందర్భంగా కలెక్టరేట్లో జరిపిన గ్రీవెన్స్ కు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఉద్యోగుల సంఘం పలు సమస్యలను దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అందులో ప్రధానంగా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల స్టడీ లీవ్ అమలు కానీ శాఖ ఏదైనా ఉంటే అది కేవలం సచివాలయ ఉద్యోగుల శాఖ మాత్రమే మిగిలిన అన్ని డిపార్టెంట్లోనూ ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు స్టడీ లీవ్ ద్వారా ప్రయోజనం పొందుతున్నారు . అయితే సచివాలయ శాఖలో ఉన్న రాజ రా సచివాలయ ఉద్యోగులు ప్రమోషన్లకు ఉపయోగపడే హయ్యర్ ఎడ్యుకేషన్ వినియోగించు లేకపోతున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జీవో 342 అమలు కాకుండా నిర్వీర్యం చేస్తున్నారు.అర్జీ పెట్టుకున్న ఉద్యోగులకు ఉన్నతాధికారులు రకరకాల నిబంధనలు పేరుతో తిరస్కరిస్తూ ఉద్యోగుల భవిష్యత్తును ముందుకెళ్ళకుండా అడ్డుకుంటున్నారు మార్చి నెలలో ఒక ఐఏఎస్ అధికారి కి పీహెచ్డీ చేసుకోవడానికి ప్రభుత్వమే స్టడీలు పేరుతో అనుమతి ఇచ్చింది కానీ కింద స్థాయి ఉద్యోగుల భవిష్యత్తును కాలరాస్తున్నారు ఇది న్యాయం కాదు దయచేసి వీలైనంత త్వరగా సచివాలయం శాఖలో స్టడీ లీవ్ అమలయ్యే విధంగా గైడెన్స్ ఏర్పాటు చేసి జీవో నెంబర్ 342ను అమలు చేయాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ద్వారా ప్రభుత్వానికి అభ్యర్థన తెలియజేశాము అంతేకాకుండా సచివాల శాఖలో 2019 రిక్రూట్మెంట్ లో ఫేస్ వన్ లో సెలెక్ట్ అయిన ఉద్యోగులకు వాళ్ల సీనియారిటీ మరియు ప్రమోషన్లలో ఇబ్బంది కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 166 ,జణహీూ డైరెక్టర్ ఉత్తర్వులు రక్షణ కల్పించినప్పటికీ నిబంధనలను విరుద్ధంగా గ్రాస్ మార్క్ కలిపిన ఉద్యోగులను ముందుకు తీసుకొచ్చి భవిష్యత్తును అంధకారంలో పెడుతున్న విషయాన్ని కూడా కమిషన్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది.కార్యక్రమంలో =జుఖీ జిల్లా అధ్యక్షుడు ముత్యాల రాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేపమాను వినోద్ కుమార్ మరియు సెక్రెటరీ హరి ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ప్రకారం పదోన్నతుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి









అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 21 :

MEF రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లప్ప గంగాధర్ ఏపీలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఎస్సీ ఉద్యోగుల పదోన్నతుల్లో రిజర్వేషన్లను సక్రమంగా అమలు చేయాలని కోరుతూ అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన గౌరవ శ్రీ కె ఎస్ జవహర్ ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఎస్సీ ఉద్యోగుల పదోన్నతుల్లో రిజర్వేషన్లను సక్రమంగా వివిధ శాఖలు అమలు చేయడం లేదని అడ్వకసి పేరుతో మాదిగలకు రావలసిన అవకాశాలను ఇతర వర్గాలకు బదిలాయిస్తున్నారని కమిషన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అంతేకాకుండా ఉద్యోగ ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియలో ఓపెన్ లో సెలెక్ట్ అయిన ఎస్సీ ఎస్టీ అభ్యర్థులను ఆయా రిజర్వేషన్ స్థానాల్లో భర్తీ చేసి ఎస్సీ ఎస్టీ మెరిట్ అభ్యర్థులకు అన్యాయం చేస్తున్నారని కమిషన్ చైర్మన్ కె ఎస్ జవహర్ కి విన్నవించడం జరిగింది . ఈ సందర్భంగా స్పందించిన చైర్మన్ ఈ సమస్యను ఏపీ చీఫ్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్తామని తప్పకుండా ఎస్సీ ఉద్యోగ, ఉపాధ్యాయ పదోన్నతుల్లో తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు,ఎస్సీ కమిషన్ చైర్మన్ శ్రీ కే ఎస్ జవహర్ ని కలిసిన వారిలో ఎం ఈ ఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లప్ప గంగాధర్,జాతీయ కార్యవర్గ సభ్యులు సాకే అమర్నాథ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హనుమంతరావు, జిల్లా అధ్యక్షులు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, అదనపు ప్రధాన కార్యదర్శి నాగరాజ్, ఇతర నాయకులు జగన్ మోహన్ రావు, కుల్లాయప్ప,నారాయణస్వామి మొదలగువారు పాల్గొన్నారు.

## జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారులతో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవిత



అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 21 :

అనంతపురంలోని ఆర్ ఒ బీ గెస్ట్ హౌస్‌లో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారులతో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు శ్రీమతి సవిత ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలోని బీసీ సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు, విద్యా రంగానికి సంబంధించిన అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రత్యేకంగా పదవ తరగతి పరీక్ష రాసిన విద్యార్థులు ఫలితాలపై మంత్రి సవిత, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధికారులతో సమీక్షించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ఈడీ బీసీ వెల్ఫేర్ అధికారులతో నిర్వహించిన సమీక్షలో, జిల్లాలో బీసీ భవనాల నిర్మాణాల గురించి చర్చించారు. బీసీ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సవిత, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ప్రతి పథకం లబ్ధిదారులకు చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.

# విశ్వబ్రాహ్మణులకు రాజకీయంగా అవకాశాలు కల్పిస్తాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి

- విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్, డైరెక్టర్లకు అభినందన, సన్మాన సభ
- ముఖ్య అతిథులుగా మంత్రి సవిత, ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా
- నాకు టికెట్ వచ్చినప్పుడు మొదట ఆదరించింది విశ్వబ్రాహ్మణులే
- విశ్వబ్రాహ్మణులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలన్న ఎమ్మెల్యే దగ్గుపాటి





**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 21 :**



విశ్వబ్రాహ్మణులకు రాజకీయంగా అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తామని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. విశ్వబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్, డైరెక్టర్లకు అభినందన సభ పండుగ వాతావరణంలో జరిగింది. నగరంలోని ఓల్డ్ టౌన్ లోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో పాటు వందలాది మంది విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, కులస్థులు పాల్గొన్నారు. మంత్రి, ఎమ్మెల్యే విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ కమ్మరి పార్వతమ్మతో పాటు ఇతర డైరెక్టర్లకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి బీసీల పక్షపాతిగా పనిచేస్తోందన్నారు. ఆరోజు ఎన్టీఆర్ దగ్గర నుంచి ఈరోజు చంద్రబాబు వరకు ప్రతి ఒక్కరు బీసీలకు సముచిత స్థానం కల్పిస్తున్నారని చెప్పారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో మొత్తం 11 మందికి రాష్ట్ర కార్పొరేషన్లలో డైరెక్టర్లుగా అవకాశం వస్తే ఇందులో 7మందికి బీసీలు ఉన్నారని చెప్పారు. ఇది బీసీల పట్ల తమకున్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. అర్బన్ నియోజకవర్గంలో తనకు టికెట్ వచ్చిన సమయంలో రంగాచారి ముందుకు వచ్చి ఓల్డ్ టౌన్ లో సమావేశం ఏర్పాటు చేశారని గుర్తు చేసుకున్నారు. విశ్వబ్రాహ్మణులు ఇచ్చిన సహకారాన్ని ఎప్పటికీ మరువలేనని దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మొదట రంగాచారికి ఛైర్మన్ పదవి కావాలని ప్రయత్నించామని.. కానీ అనుకోకుండా అది దక్కలేదని డైరెక్టర్ గా అవకాశం కల్పించారన్నారు. నగరంలో 7వేల మంది విశ్వబ్రాహ్మణులు ఉన్నారని... అయితే వారిలో రాజకీయంగా చైతన్యం కాస్త తక్కువ కనిపిస్తోందన్నారు. వారికి రాజకీయంగా అన్ని అవకాశాలు కల్పించి ముందుకు తీసుకెళ్తామన్నారు. ఆర్థికంగా చేయూతనందించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.



# పారదర్శకత, సమాచారం, సేవల్లో వేగం పెంచేందుకే స్మార్ట్ ఫోన్లు ఇస్తున్నాం

- ఐకేపీ యానిమేటర్లకు సెల్ ఫోన్ల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత
- మూడు మండలాలలోని 120మంది యానిమేటర్లకు ఫోన్లు పంపిణీ
- మహిళా సంఘాల సభ్యులకు మెరుగైన సేవలందించాలన్న ఎమ్మెల్యే సునీత





రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, ఏప్రిల్ 21 :స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందించే సేవల్లో వేగం పెంచడం, కచ్చితమైన సమాచారం, పారదర్శకత కోసమే యానిమేటర్లకు స్మార్ట్ ఫోన్లు అందజేస్తున్నట్టు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాల యానిమేటర్లకు ప్రభుత్వం మంజూరు చేసిన సెల్ ఫోన్లను ఆమె పంపిణీ చేశారు. పంగల్ రోడ్డు సమీపంలోని టీటీడీసీలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతతో పాటు మూడు మండలాల అధికారులు, యానిమేటర్లు పాల్గొన్నారు. మొత్తం 120మందికి ఈ సెల్ ఫోన్లు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పరిపాలన, ఇతర కార్యక్రమాలను ఆధునీకరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందులో భాగంగా స్వయం సహాయక బృందాల కార్యకలాపాల సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి.. ప్రభుత్వం యానిమేటర్లకు ఉచిత మొబైల్ ఫోన్‌లను పంపిణీ చేస్తోందన్నారు. దీని ద్వారా రికార్డులన్నీ సెల్ ఫోన్ లో ఉండేలా చేసుకోవచ్చున్నారు. యానిమేటర్లు ఈ సెల్ ఫోన్ల ద్వారా రుణాలు, గ్రూపు నిర్వహణ, మరియు పుస్తకాల నిర్వహణకు సంబంధించిన సమాచారాన్ని రికార్డ్ చేసి, నేరుగా రాష్ట్ర సర్వర్‌లకు అప్‌లోడ్ చేయడానికి వీలు ఉంటుందన్నారు. ఏ సభ్యురాలు ఎంత డబ్బు చెల్లిస్తున్నారు.. అది బ్యాంక్ వరకు చేరుతోందా లేదా, ఇంకా ఎంత చెల్లించాలి వంటి సమగ్ర వివరాలు సెల్ ఫోన్ లో నిక్షిప్తమవుతాయన్నారు. ఇది వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు పారదర్శకత, నమ్మకాన్ని పెంచుతుందన్నారు. వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# పెనుకొండలో జిల్లావ్యాప్తంగా ఉన్న పెట్రోల్ బంక్ యజమానులతో సమావేశమైన జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్






**పుట్టపర్తి క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 21 :**

రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేసిన ఎస్పీ... వేగం కన్నా.. క్షేమమే ముఖ్యం.. రోడ్డు భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రమాదాల నివారణకు అనుసరించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ...రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన మరింత పెంచి ప్రమాదాలను పూర్తిగా తగ్గించాలన్న ధ్యేయంతో రవాణా శాఖ పోలీసులు పెట్రోల్ బంక్ యజమానులు అవగాహన పెంచేలా కార్యక్రమం ఏర్పాటు చేశాం....మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ సీట్ బెల్ట్ లేకపోవడం వల్లే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారు...2025 సంవత్సరంలో జిల్లాలో 355 రోడ్డు ప్రమాదాలు జరిగితే అందులో 185 మంది మృత్యువాత పడ్డారు.మద్యం మత్తులోనే ఎక్కువమంది రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు.జిల్లాలో రొద్దం,సోమందేపల్లి పరిగి ధర్మవరం రూరల్ ప్రాంతాల్లో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి...జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం సాయంత్రం 6 నుంచి 9 గంటల లోపు జరుగుతున్నాయి.మైనర్లకు వాహనాలు ఇవ్వడం వల్ల కూడా అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి......వాహనాలు నడిపే క్రమంలో హెల్మెట్, సీట్ బెల్ట్ వాడడం ఎంతో ముఖ్యమైన విషయంపై ప్రజల్లో అవగాహన మరింత పెంచుదామని పిలుపు.రోడ్డు భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు రోడ్డు ప్రమాదాల నివారణకు అనుసరించాల్సిన పద్ధతులపై శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలో పెట్రోల్ బంక్ యజమానులతో జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ సమావేశం నిర్వహించారు. రోడ్డు రవాణా శాఖ అధికారులు పెట్రోల్ బంక్ యజమానులతో కలిసి జరిగిన సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన మరింత పెంచుదామని పిలుపునిచ్చారు. గత ఏడాది జిల్లాలో 355 రోడ్డు ప్రమాదాలు జరిగితే అందులో 185 మంది మృత్యువాత పడ్డారన్నారు. మద్యం సేవించి సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ లేదా సీట్ బెల్ట్ తప్పక వాడాలన్నారు. జాతీయ రహదారులు జిల్లా మీదుగా ఉన్నందున జిల్లాలోని ఏడు ఎనిమిది మండలాల్లో నిత్యం ఒక రోడ్డు ప్రమాదం జరుగుతోందన్నారు. మరీ ముఖ్యంగా రొద్దం,సోమందేపల్లి పరిగి ధర్మవరం రూరల్ ప్రాంతాల్లో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ విధులు ముగించుకుని ఇళ్లకు వెళ్లే క్రమంలో వేగం కన్నా క్షేమము ముఖ్యమని భావించి జాగ్రత్తగా పాటించాలన్నారు. జిల్లాలో జాతీయ రహదారులు సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల లోపే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి తల్లిదండ్రి చిన్న పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వద్దని మైనర్లకు వాహనాలు ఇవ్వడం వల్ల కూడా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని , రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సంయుక్తంగా ముందుకెళదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి కరుణ సాగర్ రెడ్డి, డిఎస్పీ నరసింగప్ప, డిసిఆర్బి సి ఐ లక్ష్మీకాంత్ రెడ్డి ,డీఎస్ఓ వంశీకృష్ణారెడ్డి, పెట్రోల్ బంక్ యజమానులు ట్రాన్స్పోర్ట్ ,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# అనంత పాలదాణాను సద్వినియోగం చేసుకోవాలి

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 21 :

– అనంత పాలదాణాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అనంత పాలదాణాను ప్రారంభించి, రైతులకు జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బుక్కరాయసముద్రం, రాప్తాడు, ఆత్మకూరు, నార్పల, అనంతపురం, కూడేరు, కుందుర్పి మండలాల్లోని పిఎసిఎస్ గోడౌన్లలో అనంత పాలదాణాను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఒక ప్యాకెట్ పాలదాణా 1,125 రూపాయలు ఉంటుందని, అవసరమైన రైతులు పాలదాణాను తీసుకోవచ్చున్నారు. జిల్లా పశు సంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారి ప్రత్యేక ఆసక్తితో రైతుకు ప్రయోజనం చేకూర్చాలని అనంత పాలదాణాను జిల్లాలో అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. వేసవిలో పచ్చ పశుగ్రాసాల కొరత ఉందని, అనంత పాలదాణాను రైతులు ఉపయోగించుకోవాలన్నారు. సహకార శాఖ సహకారంతో అనంత పాలదాణాను తీసుకురావడం జరిగిందని, దీని ద్వారా సహకార శాఖకు రెవెన్యూ జనరేట్ అవుతుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో కొన్ని మండలాల్లో అనంత పాలదాణా అందుబాటులో ఉందని, నెల తర్వాత సాధకబాధకాలు తెలుసుకొని జిల్లాలో అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ అరుణకుమారి, పశుసంవర్ధక శాఖ బుక్కరాయసముద్రం అసిస్టెంట్ డైరెక్టర్ డా. రత్నకుమార్, అయా శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# డీఈవో ఫ్లెక్సీలు తొలగించమని ఆదేశాలు జారీ చేసిన పట్టించుకోని మున్సిపల్ అధికారులు

- నగరంలో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసిన పాఠశాల ప్రచార ఫ్లెక్సీలను తొలగించాలి
- ముందస్తుగా అడ్మిషన్లు ప్రారంభమంటూ ప్రచారం నిర్వహిస్తున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలి
- రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలను పాటించకుండా నగరంలో ముందస్తు అడ్మిషన్ లంటూ ప్రచార హార్బాటాలు
- ముందస్తు అడ్మిషన్లు అంటూ ప్రచార ఫ్లెక్సీలు తొలగించకపోతే ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధం..AISF
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా
- ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి





**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 21 :**

అనంతపురం అర్బన్: అనంతపురం నగరంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల అడ్మిషన్లు ప్రారంభమంటూ ముందస్తుగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ ఆదేశాలు జారీ చేసిన ఇంతవరకు మున్సిపల్ అధికారులు తొలగించకపోవడం నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అడ్మిషన్లు ప్రారంభం కాకముందే నగరంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు వాటిని తొలగించమని ఆదేశాలు జారీ చేసిన మున్సిపల్ అధికారులు ఇప్పటివరకు కూడా తొలగించడం లేదని మండిపడ్డారు.అనంతపురం నగరంలో ఎన్నడూ లేని విధంగా 2026 27 అకాడమీ ఇయర్ కి సంబంధించి అడ్మిషన్లు ప్రారంభం మా విద్యాసంస్థలలో చేరండి అంటూ నగరంలో ప్రధాన కూడలిలో యాడ్స్ రూపంలో ఉన్నటువంటి వాటికి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అకాడమీ క్లియర్ జూన్లో ప్రారంభమవుతుంది అప్పుడు అడ్మిషన్లు చేసుకోవడానికి రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలు జారీ చేస్తుంది కానీ అనంతపురం నగరంలో కార్పొరేట్ విద్యా సంస్థలు ఇన్ఫినిటీ దా న్యూ హారిజంటల్ బిఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ సంసిద్ స్కూల్ ఇలా మరికొన్ని పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు ప్రారంభమంటూ పెద్ద పెద్ద హోల్డింగులలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారని తక్షణమే వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలను తుంగలో తొక్కుతూ ముందస్తుగా అడ్మిషన్లు ప్రారంభమంటూ ఏర్పాటుచేసిన ప్రచార ఫ్లెక్సీల విద్యాసంస్థల పైన చర్యలు తీసుకొని వాటిని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా నగరంలో విచ్చలవిడిగా ప్రచార ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు ఈ ఫ్లెక్సీలను తొలగించమని జిల్లా విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ,మున్సిపల్ అధికారులకు కనపడవా,, లేక కనపడినా కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారా అని మండిపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా అకాడమీ ఇయర్ ప్రారంభం కాకనే ప్రచార ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వాటిని తక్షణమే తొలగించాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్షంగా తొలగిస్తామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ జిల్లా సహాయ కార్యదర్శి చందు నాయకులు బాబ్జాన్, ఆఫాన్, సుసురుత్, తేజ, సాయి, పవన్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

# ఓబులదేవరచెరువులో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ఆర్ఎంపీ క్లినిక్ సీజ్







పుట్టపర్తి కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 21 :జిల్లా కలెక్టర్ మంగళవారం ఓబులదేవరచెరువులోని 'హనుమాన్ మెడికల్ స్టోర్'ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సమయంలో ఒక ఆర్ఎంపీ (=వ్రా) రోగులకు నిబంధనలకు విరుద్ధంగా ఇంజక్షన్లు, స్టెరాయిడ్లు ఇస్తూ కలెక్టర్ కి రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారు.కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ , వైద్య శాఖాధికారి (Medical Officer), మరియు ఎస్‌హెచ్‌ఓ (ూనూ)లతో కూడిన బృందం తక్షణమే రంగంలోకి దిగి సదరు క్లినిక్‌ను తనిఖీ చేసింది. అనుమతి లేకుండా వైద్యం అందిస్తున్నట్లు నిర్ధారించి, క్లినిక్‌ను లిసీజ్‌లి చేశారు. అనంతరం స్థానిక సాక్షుల సమక్షంలో పంచనామా నిర్వహించి కేసు నమోదు చేశారు.జిల్లా కలెక్టర్ ద్వారా హనుమాన్ మెడికల్ స్టోర్ పరిశీలన,ఆర్ఎంపీ ద్వారా ప్రమాదకరమైన స్టెరాయిడ్లు, ఇంజక్షన్ల వినియోగం.రెవెన్యూ మరియు వైద్య ఆరోగ్య శాఖల సమన్వయంతో క్లినిక్ సీజ్.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఇలాంటి అనధికారిక వైద్యశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో తహసిల్దార్ల్ టి.శ్రీనివాస్రెడ్డి వైద్య అధికారి కమల్, తధితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

- రెండు గ్రామాల మధ్య తొలిసారిగా తారు రోడ్డు నిర్మాణం
- కోటి 30 లక్షలతో నిర్మించిన పుల్లలరేవు గ్రామ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత
- 50లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు కూడా ప్రారంభం
- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు
- 22 నెలల్లో 26 కోట్లతో అభివృద్ధి చేశామన్న ఎమ్మెల్యే సునీత





**రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, ఏప్రిల్ 21 :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ 22 నెలల్లో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. గొందిరెడ్డిపల్లి నుంచి పుల్లలరేవు వరకు 1కోటి 30లక్షల ఏ.పీ.ఆర్.ఆర్.పి నిధులతో నిర్మించిన బి.టి.రోడ్డును కూడా



ప్రారంభించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు. రోడ్డు నిర్మాణంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఇదే కార్యక్రమంలో రాప్తాడు మండలం పుల్లలరేవులో రూ.50లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. ఈ 22నెలల్లోనే ఈ మండలంలో 26కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేసినట్టు ఆమె వివరించారు. ఇప్పటివరకు గొందిరెడ్డిపల్లి నుంచి పుల్లలరేవుకు తారు రోడ్డు లేదని తొలిసారిగా ఈ రోడ్డు నిర్మించామన్నారు. ఎన్నికల సమయంలో గ్రామానికి వచ్చినప్పుడు ఇక్కడ ప్రజలు తమకు ఇన్నేళ్లలో తారు రోడ్డు కూడా లేదని తన దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. అందుకే 1కోటి 30 లక్షలతో ఈ రోడ్డు నిర్మించినట్లు చెప్పారు. ఇక్కడ ప్రజలు ఆనందం చూస్తుంటే తనకు కూడా చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు. ఒక రాప్తాడు మండలం లోని కాకుండా ఎక్కడా రోడ్డు సమస్య లేకుండా చేసే విధంగా పనులు చేపట్టామన్నారు రానున్న ఏడాది లోపు అన్ని పనులు పూర్తవుతాయని ఆమె స్పష్టం చేశారు. రాప్తాడు నియోజకవర్గంలో ఇప్పటికే అన్ని చెరువులకు సాగునీరు అందించే విధంగా ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని ఆమె స్పష్టం చేశారు.

# ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో బీజేపీ నాయకులు ప్రెస్ మీట్

- ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో వైస్సార్సీపీ ఆరోపణలకు బీజేపీ కౌంటర్
- కేతిరెడ్డి ఫిర్యాదు రాజకీయ స్టంట్ మాత్రమే -- బీజేపీ ఘాటు కౌంటర్!
- రైతుల పేరుతో డ్రామా... వాస్తవాలు బయటపెడతాం-- బీజేపీ హెచ్చరిక
- అవినీతి చరిత్ర ఉన్నవారే ఆరోపణలు చేయడం హాస్యాస్పదం: బీజేపీ నాయకులు
- నిజాలను మర్చిపోయి ఆరోపణలు చేయడం తగదు -- బీజేపీ నాయకులు
- కేతిరెడ్డి వ్యాఖ్యలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం -- బీజేపీ నాయకులు
- ఆరోపణలు నిరూపించండి... లేదంటే క్షమాపణ చెప్పండి: బీజేపీ నాయకులు సవాల్
- నిజాలు బయటపెడతాం -- కేతిరెడ్డికి బహిరంగ సవాల్
- రైతుల జోలికి వస్తే ఊరుకోము -- బీజేపీ నాయకులు హెచ్చరిక
- అవినీతి బయటపెడతాం... ఎవరైనా వదలము -- బీజేపీ నాయకులు
- ప్రజలను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవు -- బీజేపీ నాయకులు





**ధర్మవరం, కదిలించే వార్త, ఏప్రిల్ 21:--** ధర్మవరం నియోజకవర్గానికి చెందిన వైస్సార్సీపీ సమన్వయ కర్త, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి సోమవారం రోజున శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్ కార్యక్రమంలో సమర్పించిన ఫిర్యాదుపై, ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో బీజేపీ నాయకులు ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా ముదిగుబ్బ మండల ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, ధర్మవరం రూరల్ మండల బీజేపీ అధ్యక్షుడు చంద్ర మరియు ఇతర నాయకులు మీడియాతో మాట్లాడారు. ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ మాట్లాడుతూ.... కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి చేసిన ఫిర్యాదు పూర్తిగా రాజకీయ ప్రేరిత చర్య మాత్రమేనని పేర్కొన్నారు. రైతుల సమస్యల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. రైతులకు ఎకరాకు రూ.16,000 చొప్పున నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతున్న సబ్సిడీని కూడా అడ్డుకునే విధంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఈ సాయం నేరుగా రైతుల ఖాతాల్లోకి వెళ్లే పారదర్శక విధానం ద్వారా అందుతున్నదని స్పష్టం చేశారు. ముదిగుబ్బ మండలంలో హార్టికల్చర్ పథకాల కింద రైతులకు సమానంగా లబ్ధి చేకూర్చాలని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ముదిగుబ్బ మండలంలో వైసీపీ పార్టీకి చెందిన వారికే నష్టపరిహారం అందింది దాన్ని కూడా అందకుండా చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డికే దక్కుతుంది, రాజకీయ పార్టీలు, వ్యక్తులు అనే తేడా లేకుండా నిజమైన రైతులందరికీ లబ్ధి అందుతుందని పేర్కొన్నారు. గత వైస్సార్సీపీ ప్రభుత్వ కాలంలో ఉపాధి హామీ పథకంలో భారీ అవినీతి జరిగిందని ఆరోపిస్తూ, చనిపోయిన వ్యక్తుల పేర్లతో పనులు చూపించి నిధుల దుర్వినియోగం జరిగిన విషయాలు వెలుగులోకి వచ్చాయని గుర్తుచేశారు. ఈ అంశాలపై త్వరలోనే సమగ్ర విచారణ కోరనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, గతంలో సీపీఆర్ (జూ=) పథకాల కింద జరిగిన అవకతవకలు, భూ కబ్జాలు, నకిలీ లబ్ధిదారుల వ్యవహారాలపై పూర్తి వివరాలు సేకరించి జిల్లా కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు వెల్లడించారు. రైతుల పక్షాన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ నిలుస్తుందని, ఎవరైనా రైతులను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తే కఠినంగా ఎదుర్కొంటామని హెచ్చరించారు. ధర్మవరం రూరల్ మండల బీజేపీ అధ్యక్షుడు చంద్ర మాట్లాడుతూ.... కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి గారు చేసిన ఫిర్యాదు పూర్తిగా రాజకీయ స్టంట్ మాత్రమేనని పేర్కొన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు ముదిగుబ్బ పర్యటనలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజాదరణ పొందుతున్న సమయంలో, దాన్ని చూసి భయపడి కేతిరెడ్డి గారు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారని విమర్శించారు. గతంలో 2019--2024 వైస్సార్సీపీ ప్రభుత్వ కాలంలో ఉపాధి హామీ పథకం అమలులో అనేక అవకతవకలు జరిగాయని, చనిపోయిన వ్యక్తుల పేర్లతో కూడా బిల్లులు వేసిన ఘటనలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. అలాగే కేతిరెడ్డి సొసైటీ భూముల గురించి రేగాటి పల్లి సొసైటీ భూములు గురించి కూడా ఫిర్యాదు చేసి ఉంటే బాగుండేది, కానీ కేతిరెడ్డి అవిశాలపైన మాట్లాడడు ఎందుకంటే ఆయన అధికారంలో ఉన్నప్పుడు చిగిచెర్ల, రేగాటపల్లి సొసైటీ భూములకు సంబంధించి బినామీల కబ్జాకోర్ ఈ కేటు రెడ్డి(కేతిరెడ్డి). అదేవిధంగా భూ కబ్జాలు, రికార్డుల తారుమారులు, కాంట్రాక్టర్ల బిల్లుల విషయంలో అవినీతి వంటి అనేక అంశాలు కేతిరెడ్డి పాలనలో జరిగాయని ఆరోపించారు. 2005లో జరిగిన పరిటాల రవీంద్ర హత్య ఘటన తరువాత ఎంఆర్వో కార్యాలయంలో రికార్డులు నాశనం అయిన విషయాన్ని ఇప్పుడే ప్రస్తావించడం వెనుక రాజకీయ ప్రయోజనాలున్నాయని ప్రశ్నించారు. ముదిగుబ్బ మండలంలో రైతులకు అందుతున్న పథకాల విషయంలో ఎలాంటి వివక్ష లేదని, ప్రతి రైతుకూ సమాన న్యాయం జరుగుతోందని స్పష్టం చేశారు. కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి గారికి బహిరంగ సవాల్ విసురుతూ, భూ వ్యవహారాలపై ఆరోపణలు నిరూపించాలని, లేదంటే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు స్పష్టం చేసినది ఏమిటంటే, ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ధర్మవరం నియోజకవర్గంలో పారదర్శకంగా, అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని, గతంలో జరిగిన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి నిజాలు బయటపెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు జింక చంద్ర, బత్తలపల్లి మండలబీజేపీ అధ్యక్షులు భాస్కర్, పోతుకుంట రాజు, నారా కొండయ్య చౌదరి, భక్తవత్సలం నాయుడు, 8వ వార్డు బిజెపి నాయకులు జూటూరు వెంకటేష్, రమేష్, నబీరసూల్, గొట్లూరు అనిల్, వెంకటేశ్వర్లు చౌదరి, అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు ఎందులోనూ తక్కువ కాదు

- ఇంటర్ స్టేట్ టాపర్ కు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అభినందన
- ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ ను కలిసిన ఎమ్మెల్యే పరిటాల సునీత
- ఇంటర్ స్టేట్ టాపర్ అనురాధకు సన్మానం, 20వేల బహుమతి
- భవిష్యత్ లో ఏ సహాయం కావాలన్న చేస్తామన్న ఛైర్మన్ జవహర్







రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, ఏప్రిల్ 21 :

ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు ఎందులోనూ తక్కువ కాదని.. వారు కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా రాణిస్తున్నారని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండలం, కురుగుంట అంబేడ్కర్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బైపిసిలో అత్యుత్తమ మార్కులు సాధించిన అనురాధాను ఎమ్మెల్యే సునీత ప్రత్యేకంగా అభినందించారు. శింగనమల మండలం శోదనపల్లి గ్రామానికి చెందిన రమేష్, శివలక్ష్మి దంపతుల కుమార్తె అనురాధ ఇంటర్ లో కార్పొరేట్ కళాశాలకు ధీటుగా రాణించింది. ఏకంగా 989/1000 మార్కులతో ప్రతిభ కనబరిచి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా పరిటాల సునీత అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో బాలికను ప్రత్యేకంగా సన్మానించి 20వేల రూపాయలు నగదు బహుమతి అందజేశారు.

అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సి కమిషన్ చైర్మన్ జవహర్ ని.. ఎమ్మెల్యే పరిటాల సునీత కలిశారు. జిల్లా పర్యటనలో భాగంగా అనంతపురం వచ్చిన జవహర్ ను ఆర్.అండ్.బి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు.

ఇద్దరు పలు అంశాల గురించి చర్చించారు. గతంలో తాము మంత్రులుగా ఉన్న సమయాన్ని గుర్తు చేసుకున్నారు. మరోవైపు అనురాధను ఎస్సి కమిషన్ ఛైర్మన్ జవహర్ దగ్గరకు తీసుకెళ్లారు. ఆయన విద్యార్థిని ప్రతిభ చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కళాశాలలో చదివి ఇంత మంచి మార్కులు సాధించి.. ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఛైర్మన్ జవహర్ బాలికను ప్రత్యేకంగా అభినందించి స్వీట్ తినిపించారు. భవిష్యత్తులో విద్యాపరంగా ఏ సహాయం అవసరమైనా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో

## ...మహిళలు, బాలికల భద్రతపై అవగాహన కార్యక్రమం

- స్త్రీరక్ష పోర్టల్ , శక్తి యాప్ సేవలు మరియు మహిళా రక్షణ చట్టాలపై అవగాహన
- స్త్రీరక్ష పోర్టల్ ద్వారా ఇంటి నుండి బయటికెళ్లకుండా నెమ్మదిగా ఇంట్లోనే ఉంటూ సమస్యలు పరిష్కారం చేసుకోవచ్చని పిలుపు






శింగనమల, విద్య, కదిలించే వార్త, ఏప్రిల్ 21 :

శింగనమల మండలం లోలూరు దగ్గర ఉన్న హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మహిళలు, బాలికల భద్రతపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు అనంతపురం మహిళా పోలీస్ స్టేషన్ సిఐ అయిన జి వెంకటేశ్వర్లు సింగనమల ఎస్సై పి విజయ్ కుమార్ తో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా సిబ్బంది, విద్యార్థులు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. మహిళా భద్రతకు ప్రభుత్వం మరియు పోలీసుశాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలు, బాలికలు ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా ధైర్యంగా, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినా లేదా వేధింపులకు గురిచేసినా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. మహిళల రక్షణ కోసం "శక్తి యాప్" అమలు చేస్తున్నామని తెలిపారు. ఆపద సమయాలలో మహిళలు ఈ యాప్‌లో బటన్ నొక్కగానే పోలీసులు తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను రక్షిస్తారని జ× జి వెంకటేశ్వర్లు వివరించారు.

# రాష్ట్రంలో వివక్ష లేని సమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా ఎస్సీ కమిషన్ చేస్తుంది..

- : ఎస్సీలకు రక్షణ కల్పించాలి.. ఇందుకు అధికారులు సహకరించాలి.. వారి సమస్యలను పరిష్కరించాలి..
- : ఎస్సీలపై వివక్ష లేదా దాడులు జరిగినప్పుడు పోలీసు అధికారులు ఖచ్చితంగా కేసులు నమోదు చేయాలి
- : దళితులకు రక్షణగా ఎస్సీ కమిషన్ ఎల్లప్పుడూ ఉంటుంది..
- : అధికారులు బాధ్యతగా పని చేయాలి.. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను సానుభూతితో స్వీకరించాలి
- : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ కెఎస్.జవహర్
- : జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ ప్రజల అవసరాలకు అనుగుణంగా సమర్థవంతంగా పనిచేస్తున్నారని రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ అభినందన..















**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 21 :**

– రాష్ట్రంలో వివక్ష లేని సమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా ఎస్సీ కమిషన్ చేస్తుందని, ఎస్సీలకు రక్షణ కల్పించాలని, ఇందుకు అధికారులు సహకరించాలని, వారి సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ కెఎస్.జవహర్ ఆదేశించారు.– అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మంగళవారం మధ్యాహ్నం ఆయా శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు అధికారులతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ కెఎస్.జవహర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యులు బిక్షం మేకల, డాక్టర్ ప్రకంటి గౌతమ్ రాజు, రామాంజినమ్మ, రాష్ట్ర షెడ్యూల్ కులముల కమీషన్ ఉప సంచాలకులు బి.జీవపుత్ర కుమార్, డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓలు కేశవనాయుడు, ఆర్బీఎస్కె శ్రీనివాస్, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి ఖుష్బూ కొఠారి, తదితరులు పాల్గొన్నారు.– ఈ సందర్భంగా ఎస్సీ కమీషన్ చైర్మన్ కెఎస్.జవహర్ మాట్లాడుతూ ఒకప్పుడు వెనుకబడిన జిల్లాగా ఉన్న అనంతపురం, నేడు హార్టికల్చర్ హబ్‌గా మారి ఎంతో అభివృద్ధి చెందిందని కొనియాడారు. జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ గారితో మాట్లాడి, ఈ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వివక్ష కనిపించకపోయినా, గ్రామీణ ప్రాంతాల్లో కుల వివక్ష ఇంకా ఉందన్నారు. గతంలో ఉన్న 'రెండు గ్లాసుల' పద్ధతి ఇప్పుడు 'రెండు బెంచీల' రూపంలోకి మారిందని, అభివృద్ధి చెందిన నేటి కాలంలో కూడా ఇలాంటి వివక్ష ఉండటం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఎస్సీ కమిషన్ అనేది కేవలం కార్పొరేషన్ లాంటిది కాదని, ఇది రాజ్యాంగబద్ధమైన సంస్థ అని, దళితుల ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రభుత్వం మరియు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తామని స్పష్టం చేశారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల రెడ్రెసల్ సంతృప్తికరంగా సకాలంలో పరిష్కరించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ తాను సమీక్ష నిర్వహించి యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలన్నారు. కులాంతర వివాహాలు ప్రోత్సాహకాలు అందేలా మరింత మెరుగ్గా చర్యలు తీసుకోవాలని, అందరూ సమానమే అనే భావన కలిగించి ఇంకా అక్కడక్కడ ఉన్నటువంటి రెండు గ్లాసుల విధానం రూపుమాపేలా చర్యలు తీసుకోవాలన్నారు. టీటీడీలో కూడా 6 సంవత్సరాల పైగా ప్రమోషన్ల వివాదం సమీక్షించి తగు సూచనలు ఇచ్చామన్నారు. ఈ వివక్ష ఎప్పుడైతే దూరం అయితుందో అప్పుడే నిజమైన మార్పు వస్తుందన్నారు. పోలీసులు తాము కంప్లైంట్ ఇచ్చేందుకు వచ్చే ఫిర్యాదుదారులకు చిరునవ్వుతో మంచిగా మాట్లాడి ఫిర్యాదు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పిజిఆర్ఎస్ అర్థవంతంగా అర్జీదారులకు పూర్తి పరిష్కారం చేయించాలని అన్నారు.– ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ జిల్లాలో 2021 నుంచి 525 కేసులను నమోదు చేయడం జరిగిందని, అందులో ఏ కేసు ఏ స్థాయిలో ఉందో, చార్జిషీట్ దాఖలు చేసిన కేసులకు సంబంధించిన వివరాలను వివరించారు.– ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, ఎస్డీసిలు రామ్మోహన్, ఆనంద్, నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ చౌదరి, ట్రైనీ ఐపిఎస్ అశ్విన్ మనిదీప్, గుంతకల్ ఎస్డిపిఓ శ్రీనివాసులు, డిఎస్పీలు మహబూబ్ భాష, రవిబాబు, టి.శ్రీనివాస్, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, సిపిఓ అశోక్ కుమార్, ఎస్సి కార్పొరేషన్ ఈడి కుముద, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, పీఆర్ ఎస్ఈ సుబ్బారాయుడు, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, డిసిఓ అరుణకుమారి, హౌసింగ్ పిడి శైలజ, సివిల్ సప్లయిస్ డిఎం రమేష్ రెడ్డి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, ఏపిఎస్ఆర్టిసి ఆర్ఎం శ్రీలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి రవి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, చేనేత జౌళి శాఖ ఏడి వరప్రసాద్, డ్వామా పిడి సలీమ్ భాష, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710